ప్రభాత jayabheridaily.com
తెలుగు దినపత్రిక
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర ఖడ్గం
21-06-2024
శుక్రవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 298 | పేజీలు : 8 | వెల : 4
jayabherinews

జయభేరి దినపత్రిక జయభేరి చానల్లో నికార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889



2 లో

# భగ్గుమన్న విద్యార్థిలోకం

- అక్రమార్కులు నిజమే!
- దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాల ఆందోళనలు
- నీట్ పరీక్షకు ముందురోజే మాకు ప్రశ్నపత్రం అందింది
- రాత్రంతా జవాబులు బట్టీ పట్టాం: అరెస్టయిన విద్యార్థులు
- దేశంలో 'ఎడ్యుకేషన్ ఎమర్జెన్సీ'.. విపక్షాల ఆగ్రహం
- రద్దు, కేంద్రమంత్రి రిజైన్‌కు విద్యార్థుల డిమాండ్
- కౌన్సెలింగ్‌ను ఆపబోము: సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- ఎన్‌టీఏపై సమీక్షకు కేంద్రం ఉన్నతస్థాయి కమిటీ

నీట్ అక్రమాలు తవ్వినకొద్దీ బయటపడుతూనే ఉన్నాయి. 'పరీక్షకు ముందురోజు మాకు పేపర్ అందింది. రాత్రంతా బట్టీ పట్టాం' అని అరెస్టయిన విద్యార్థులు వెల్లడించారు. 40లక్షలకు పేపర్ కొన్నామని కొందరంటే, తమ బంధువులు తెచ్చి ఇచ్చారంటూ మరికొందరు చెప్పారు. పేపర్ రిగ్గింగ్ మాఫియా దేశాన్ని నడిపిస్తున్నదని విపక్షాలు మండిపడ్డాయి. నీట్‌ను రద్దుచేయడంతోపాటు, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు గురువారం దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగారు.



2 లో

## బీజేపీ రిటర్న్‌గిఫ్ట్ ఇదేనా?

- తెలంగాణలో మాత్రం వేలమా?
- కాంగ్రెస్, బీజేపీలు సింగరేణిని ఖతం చేస్తాయా?
- టీడీపీకి 16 ఎంపీ సీట్లిస్తే.. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణను ఆపింది
- తెలంగాణలో గనుల వేలం ఆపలేరా?
- ఎవరికిచ్చినా మేం వచ్చాక రద్దే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గతంలో వేలం వద్దన్న రేవంత్.. ఇప్పుడెలా సమర్థించుకుంటారని ప్రశ్న



2 లో

## ఎన్ని మీడియాలు వచ్చినా పత్రికా సామ్రాజ్యానికి ఎదురు లేదు

- మంచి సమాజాన్ని నిర్మించడానికి జర్నలిస్టులు పాటుపడాలి
- జర్నలిస్టులు తప్పు చేస్తే సమాజానికే నష్టం
- టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

దశలవారీగా రుణమాఫీ..! ............ 2
ధ్యాన్ ఫౌండేషన్ జంతువుల సంక్షేమం కోసం ............ 2
ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలి ............... 3
విద్యాహక్కు చట్టం 2009... ............... 4
విద్యార్థులకు పుస్తకాలు.. యూనిఫామ్ లు పంపిణీ ............... 5


## ప్రధాని మోదీని కలుస్తాం..

» మల్లు భట్టి విక్రమార్క షాకింగ్ కామెంట్స్



**జయభేరి, ఖమ్మం జిల్లా:**
తెలంగాణ ప్రాంతానికి ఉన్న ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి.. ఈ సంస్థ తెలంగాణకు తలమానికమని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి బంద్ అయిపోతే ఆ ప్రాంతంలో ఉన్న వేలాది మంది ఉద్యోగాలు పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంస్థ కోసం దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనీ కలుస్తామని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీల వారిని కలుపుకుని ప్రధానిని కలుస్తామని తెలిపారు. తెలంగాణ ఆస్తులను కాపాడాలని విజ్ఞప్తి చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాల కోసం తాము ఈ పని చేస్తామని తెలిపారు. ఇవన్నీ రాష్ట్ర ప్రయోజనాల కోసం చేస్తున్నావేనని అన్నారు. తమకు మద్దతు తెలిపిన సీపీఐ, మిగతా రాజకీయ

...మిగతాది 2 లో




## కవిత కస్టడీ ముగింపు.. ఇంతలోనే మరో షాక్?

**జయభేరి, ఢిల్లీ :**
దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కి సంబంధించి సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడిషియల్ కస్టడీ శుక్రవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే.. ఆమెను రౌస్ అవెన్యూ కోర్టు ముందు తీహార్ జైలు అధికారులు హాజరుపరచనున్నారు. అయితే.. కవితకు మరోసారి జ్యుడీషియల్ కస్టడీ

...మిగతాది 2 లో

## మర్మాంగాలపై డీజిల్.. అగ్గిపుల్ల గీసి చురకలు..



2 లో

- చెంచు మహిళను వివస్త్రను చేసి.. కళ్లు, మర్మాంగాల్లో పచ్చి కారం!
- కౌలుదార్ల దుర్మార్గం.. భూమిని కౌలుకిచ్చి
- వారి దగ్గరే పనికి వెళుతున్న మహిళ
- భర్తతో గొడవపడి మరో గ్రామానికి..
- నాగర్‌కర్నూల్‌లో ఘోరం.. అదుపులో నలుగురు?



## సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలులో మంటలు?

**జయభేరి, సికింద్రాబాద్ :**
సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని మెట్టుగూడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై నఈరోజు రైల్లో మంటలు చెలరేగాయి. ఒకసారిగా రెండు ఏసీ బోగీలో మంటలు చెలరే గినట్లు అధికారులు గుర్తించారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే అప్రమత్తమైన ఫైర్, రైల్వే అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని మంటల ను అదుపు చేస్తున్నారు. కాగా ప్రమాద సమయంలో రైల్ కోచ్ లో ఎవరూ లేకపో వడంతో పెను ప్రమాదం తప్పినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దక్షిణ మధ్య రైల్వే జీఎం ఆరా తీస్తున్నారు. కాగా ఈ అగ్ని ప్రమాదా నికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మొదటిపేజీ తరువాయి

## భగ్గుమన్న విద్యార్థిలోకం

నీట్ పరీక్షలో అక్రమాలపై ఒకవైపు ఆందోళనలు కొనసాగుతుండగా మరోవైపు నెట్ పరీక్షను రద్దు చేయడం పట్ల విద్యార్థిలోకం భగ్గుమన్నది. గురువారం ఉదయం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఏ, ఎన్ఎస్‌యూఐ, డీఎస్ఎఫ్, కేవైఎస్ తదితర సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని విద్యాశాఖ కార్యాలయం, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇంటి ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని, నెట్ పరీక్షలో అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని పట్టుబట్టారు. పరీక్షల్లో అవకతవకతలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

**పలువురు విద్యార్థుల అరెస్టు**

ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. పేపర్ లీక్ అయ్యిందనే ఆరోపణల నేపథ్యంలో ఎన్‌టీఏను నిషేధించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. అనేక అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలనే తమ డిమాండ్‌పై ఎన్‌టీఏ, విద్యాశాఖ స్పందించలేదని, ఇప్పుడు నెట్ పరీక్ష కూడా లీక్ కారణంగా రద్దు అయ్యిందన్నారు. ఎన్‌టీఏ మరోసారి విద్యార్థుల సమయాన్ని వృథా చేసిందని, ఈ సంస్థను పూర్తిగా రద్దు చేయాలని ఏఐఎస్ఏ డిమాండ్ చేసింది. ఆందోళన చేస్తున్న మహిళా విద్యార్థులపై పోలీసులు తీవ్రంగా దాడి చేశారని ఎస్ఎఫ్ఐ ఆరోపించింది.

## అగ్గిపుల్ల గీసి చురకలు..

ఓ చెంచు మహిళను నిర్బంధించిన ఆ కౌలుదార్లు అత్యంత క్రూరంగా హింసించారు. వివస్త్రను చేసి కొట్టారు. ఆపై పచ్చి మిరపకాయలను దంచి ఆమె కళ్లలో, మర్మాంగాల్లో పెట్టారు. మర్మాంగాలపై డీజిల్ పోసి అగ్గిపుల గీసి కాల్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లి గ్రామంలో ఈ దారుణ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఆమె పొలాన్ని కౌలుకు తీసుకొని.. ఆమెతోనే కూలీ పనులు చేయిస్తూ.. ఇంట్లో గొడవల కారణంగా కొన్ని రోజులుగా ఆమె పనులకు రాకపోవడంతో ఆగ్రహం చెంది వారు ఈ దారుణానికి ఒడిగట్టారు. బాధిత కుటుంబానికి చెందిన భూమిని అదే గ్రామానికి చెందిన బండి శివమ్మ, బండి శివుడు, బండి వెంకటేశ్వర్లు కౌలుకు తీసుకున్నారు. అక్కడే బాధిత మహిళ, భర్తతో కలిసి రోజూ సాగు పనులు చేస్తోంది. పది రోజుల క్రితం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఆమె అలిగి పుట్టిల్లయిన తీర్నాంపల్లికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లోంచి బయటపడింది. అయితే ఆమె ఆ గ్రామానికి కాకుండా పరిచయస్తులు ఉన్న చుక్కాయిపల్లి గ్రామానికి వెళ్లింది. భార్య గురించి అత్తామామలకు భర్త ఫోన్ చేసి అడగ్గా, ఆమె తమ ఇంటికి రాలేదని వారు చెప్పారు. దీంతో భార్య గురించి ఆందోళన చెందుతుండగానే మరోవైపు కౌలుదార్లు అయిన శివమ్మ, వెంకటేశ్వర్లు, శివుడు.. ఆమె ఆచూకీని గుర్తించి చుక్కాయిపల్లికి వెళ్లారు. ఆమెకు మాయమాటలు చెప్పి గ్రామంలోని తమ ఇంటికి తీసుకొచ్చారు. మరోవైపు.. కుటుంబ నియంత్రణ గురించి చెంచు నాయకులు మొలచింతపల్లి గ్రామానికొచ్చి ఇంటింటికీ తిరుగుతూ అవగాహన కల్పిస్తుండగా ఈ ఘోరం వెలుగుచూసింది. చెంచు నాయకులు పోలీసులకు సమాచారమివ్వడంతో వారొచ్చి బాధిత మహిళను కాపాడారు. ఆమె నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆమెను చికిత్స నిమిత్తం కొల్లాపూర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై పౌర హక్కుల సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితులు వెంకటేశ్వర్లు, శివుడు, శివమ్మపై కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పౌర హక్కుల సంఘం ప్రతినిధులు కొల్లాపూర్ డీఎస్పీ శ్రీనివాస్‌కు వినిపత్రమిచ్చారు. చెంచు మహిళను చిత్రహింసలకు గురిచేసిన ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని మంత్రి జూపల్లి ఆదేశించారు. చెంచు మహిళపై దాడి ఘటనలో ముగ్గురు నిందితులతో పాటు బాధితురాలి అక్క, బావ కూడా ఉన్నట్లు డీఎస్పీ చెప్పారు. వీరిలో ఇప్పటికే నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## బీజేపీ రిటర్న్‌గిఫ్ట్ ఇదేనా?

''ఆంధ్రప్రదేశ్ ప్రజలు టీడీపీకి 16 ఎంపీ సీట్లిస్తే విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపగలిగింది. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు 8, బీజేపీకి 8 ఎంపీ సీట్లు కట్టబెడితే.. ఆ రెండు పార్టీలు సింగరేణిని ఖతం చేయాలని చూస్తున్నాయి'' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రెండు జాతీయ పార్టీలు సింగరేణిని ప్రైవేటీకరించాలన్న కుట్రను ఆపలేకపోతున్నాయని విమర్శించారు. గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో 16 ఎంపీ సీట్లిస్తే కేంద్రంలో నిర్ణయాత్మకంగా ఉంటామని కేసీఆర్ చెబితే, రేవంత్ ఎద్దేవా చేశారని.. ఇప్పుడు మన బొగ్గు గనులను దుర్మార్గంగా వేలం వేయాలని చూస్తుంటే అడ్డుకునే వారే లేకపోయారని పేర్కొన్నారు. పార్లమెంటులో బీఆర్ఎస్ ఎంపీలు ఉంటే ఈ ప్రయత్నాన్ని అడ్డుకునేవారన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బొగ్గు గనులను వేలం వేయొద్దని ప్రధానికి లేఖ రాసిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు అధికారంలో ఉండి కూడా ఆ ప్రయత్నాన్ని అడ్డుకోలేకపోతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి కేంద్ర గనుల శాఖ మంత్రిగా కిషన్‌రెడ్డి నియమితులైతే.. మనకు ఏదైనా ఒక ప్రాజెక్ట్ రావాల్సింది పోయి ఉన్నదాన్ని అమ్మే పరిస్థితికి తెచ్చారని కేటీఆర్ విమర్శించారు. లోక్‌సభలో బీఆర్ఎస్ లేనందువల్లే కేంద్రం సింగరేణిని ఖతం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీ సీట్లిస్తే ప్రజలకు వారిచ్చే రిటర్న్ గిఫ్ట్ ఇదేనా? అని ఆయన నిలదీశారు. బొగ్గు గనులను ప్రైవేటు వ్యక్తులకు కాకుండా సింగరేణికి అప్పగించేలా చూడాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత ఇనుము గనులు లేకపోవడం వల్లనే నష్టాల్లోకి వెళ్తిందన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని బైలదిల్ల గనిని క్యాప్టివ్ మైన్ కింద విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించమని అడిగితే కేంద్రం ఇవ్వలేదని, దాన్ని వేలంలో అదానీకి అప్పగించిందని చెప్పారు. సొంత గని లేకపోవడం వల్ల నష్టాల్లోకి వెళ్లిన విశాఖ ఉక్కును ప్రైవేటుకు అమ్మాలని చూశారన్నారు.

**మేం వచ్చాక రద్దు చేస్తాం..**

నాలుగున్నరేళ్ల తర్వాత రాష్ట్రంలో అధికారం తమదేనని కేటీఆర్ అన్నారు. కేంద్రం కుట్రలో భాగంగా వేలంలో ఎవరైనా బొగ్గు గనులను దక్కించుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే వాటిని రద్దు చేస్తామని చెప్పారు. సింగరేణికి దక్కాల్సిన బొగ్గు గనులను ఇతరులకు అప్పగించేలా వేలం నిర్వహించాలని బీజేపీ తీసుకున్న నిర్ణయానికి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క ఎందుకు వంత పాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. గతంలో ఈ బొగ్గు గనులను వేలం వేయాలని ప్రయత్నిస్తే దాన్ని సమర్థించబోమంటూ అప్పటి సీఎం కేసీఆర్ కేంద్రానికి లేఖ రాయడంతో ఆ నిర్ణయాన్ని విరమించుకున్నారని చెప్పారు. తెలంగాణలోని బొగ్గు గనులను వేలం వేయకుండా ఇప్పటి వరకు బీఆర్ఎస్ రక్షణ కవచంలా నిలిచిందని కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణికి బొగ్గు గనులు కేటాయించాలంటూ ఎంపీ, పీసీసీ అధ్యక్షుడి హోదాలో 2021 డిసెంబరు 11న కేంద్రాన్ని డిమాండ్ చేసిన రేవంత్‌రెడ్డి వైఖరి ఇప్పుడు ఎందుకు మారిపోయిందని ప్రశ్నించారు. సింగరేణి ప్రైవేటీకరణకు పరోక్షంగా ఒప్పుకున్నట్లేనా అని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ అంశంపై పార్టీ ముఖ్యనేతలతో చర్చించి త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు.

## ఇంతలోనే మరో షాక్?

పొడిగించే అవకాశం ఉందని ఢిల్లీ వర్గాలు చెప్తున్నాయి. దీంతో.. శుక్రవారం ఈ కేసులో ఎలాంటి ట్విస్ట్ వెలుగు చూడనుందన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇదిలావుండగా.. మద్యం కుంభకోణంలో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలతో ఈడీ అధికారుల బృందం ఎమ్మెల్సీ కవితను మార్చి 15వ తేదీన అరెస్ట్ చేశారు. తొలుత ఆమె ఇంట్లో తనిఖీలు నిర్వహించిన అధికారులు.. అదే రోజు సాయంత్రం 5:20 గంటలకు అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి కొన్ని రోజుల పాటు ఆమె ఈడీ కస్టడీలో ఉన్నారు. ఆపై ఆమెను తీహార్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉంచారు. అనంతరం ఈ కేసులో సీబీఐ ఎంట్రీ ఇచ్చి, విచారణ నిమిత్తం ఆమెను కస్టడీలోకి తీసుకుంది. ఈ క్రమంలోనే దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌లో సీబీఐ సంచలన విషయాలను ప్రస్తావించింది.

లిక్కర్ కేసులో కవిత ప్రధాన కుట్రదారు సీబీఐ ఆ పిటిషన్‌లో పేర్కొంది. సౌత్ గ్రూప్‌కి గ్రూపునకు చెందిన ఓ మద్యం వ్యాపారి 2021లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను కలిశారని.. తమకు అనుకూలంగా మద్యం పాలసీని రూపొందించాలని ఆయన కోరారని తెలిపింది. అలా చేసినందుకు తమ పార్టీకి నిధులు ఇవ్వాలని ఆప్ కోరినట్లు సీబీఐ వివరించింది. ఇదంతా కవిత డైరెక్షన్‌లోనే నడిచినట్లు వెల్లడించింది. ఇలా మరెన్నో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పుడు కవిత కస్టడీ ముగియనున్న తరుణంలో.. ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయన్నది ఉత్కంఠగా మారింది.

# దశలవారీగా రుణమాఫీ..!

- మొదట రూ.లక్ష తర్వాత రూ.లక్షన్నర వరకు
- రూ.రెండు లక్షల వరకు అప్పు ఉన్న వారికి తదుపరి రెండు విడతలో..!

**జయభేరి, హైదరాబాద్ :**

జులై మొదటి వారం నుంచి పంద్రాగస్టు వరకు అమలు చేసే యోచన. ఒక రైతుకు. ఐదు ఎకరాలకు మాత్రమే రైతుభరోసా.! వచ్చే నెల మొదటి వారం నుంచి రైతు రుణమాఫీని దశలవారీగా అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అమలుకు కసరత్తు చేస్తున్న ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలు, నిధుల సమీకరణ తదితర అంశాలపై ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ఆగస్టు 15 కల్లా రుణమాఫీని అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గత కొన్ని రోజులుగా ఆర్థిక శాఖ అధికారులతోనూ, మంత్రివర్గ సహచరులతోనూ దీనిపై విస్తృతంగా చర్చించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కేంద్రం కిసాన్ సమ్మాన్ నిధి పథకానికి రూపొందించిన మార్గదర్శకాలను కూడా అధ్యయనం చేసిన ప్రభుత్వం, రుణమాఫీ అమలులో కేంద్ర మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించినట్లు తెలిసింది. దీని ప్రకారం. సంస్థలకు ఉన్న భూములకు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారికి, ప్రస్తుత, మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జిల్లా పరిషత్ చైర్మన్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత కేటగిరీల్లోని ఉద్యోగులు, డాక్టర్లు, ఇంజినీర్లు, లాయర్లు, చార్టర్డ్ ఎకౌంటెంట్లు. ఇలా పలు రంగాలకు చెందిన వారు భూములపై తీసుకొన్న రుణానికి మాఫీ ఉండదు. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకొన్న తర్వాత సుమారు 26 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ అమలు




చేయాల్సి రావచ్చని అంచనా వేస్తున్నారు. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం జులై మొదటి వారం నుంచి దశలవారీగా అమలు చేసే ఆలోచనతో ఉన్నట్లు సమాచారం. మొదట రూ.లక్ష వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేయనున్నట్లు తెలిసింది. దీనికి సుమారు రూ. ఆరు వేల కోట్లు అవసరమని సమాచారం. తర్వాత రూ. లక్షన్నర వరకు అమలు చేసే అవకాశం ఉంది. దీనికి మరో రూ.6,500 కోట్లు అవసరమని సమాచారం. ఈ రెండు దశల్లో సుమారు 16 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ అమలవుతుందని తెలిసింది. రూ.రెండు లక్షల వరకు ఉన్న వారికి తర్వాత రెండు దశల్లో అమలు చేయనున్నట్లు సమాచారం. జులైలో కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, మిగిలిన రుణ మాఫీ అమలుకు నిధులను సమీకరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**సాగు చేసే రైతుకు మాత్రమే రైతుభరోసా,**

రైతుభరోసా అమలుకు సంబంధించిన మార్గదర్శకాలపైనా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గుట్టలు, కొండలు, రియల్ ఎస్టేట్ లేఅవుట్ల లాంటివన్నీ మినహాయించనున్నారు. సాగు చేసే రైతుకు మాత్రమే రైతుభరోసా దక్కాలనేది ప్రభుత్వ ఉద్దేశమని, దీనికి తగ్గట్లుగానే మార్గదర్శకాలుంటాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎన్ని ఎకరాల భూమి ఉన్నా, ఒక రైతుకు ఐదు ఎకరాలకు మాత్రమే రైతుభరోసాను పరిమితం చేయనున్నట్లు తెలిసింది.

# ధ్యాన్ ఫౌండేషన్ జంతువుల సంక్షేమం కోసం




- 4,500 సంవత్సరాల క్రితం పతంజలి మహర్షి నిర్దేశించిన ఉచిత యోగాను బోధించడానికి ధ్యాన్ ఫౌండేషన్ ఆదివారం నగరంలోని బంజారాహిల్స్‌లో కొత్త ధ్యాన్ సెంటర్‌ను ప్రారంభించనుంది.
- యోగా సాధన, వ్యాపారం కాదు: అశ్విన్ గురూజీ
- పశువుల పునరావాసం కోసం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (BSF)తో కలిసి పనిచేసే ఏకైక భారతీయ లాభాపేక్షలేని సంస్థ ధ్యాన్ ఫౌండేషన్.
- అశ్విని గురూజీ వారి మార్గదర్శకత్వంలో తరగతులు IIM, బెంగళూరు, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, లండన్ మొదలైన ప్రతిష్టాత్మక సంస్థలలో ఉపన్యాసాలు అందించారు.

**జయభేరి, హైదరాబాద్, జూన్ 20 :**

స్వచ్ఛందంగా నడిచే సామాజిక సంస్థ ధ్యాన్ ఫౌండేషన్ ఉచిత యోగా శిక్షణ కోసం బంజారాహిల్స్‌లో కొత్త ధ్యాన్ సెంటర్‌ను ప్రారంభించనుంది. ఇది అత్యాధునిక యోగా కేంద్రం అవుతుంది. ఆదివారం దాని వాలంటీర్లచే లాంఛనంగా తెరవబడుతుంది. ధ్యాన్ ఫౌండేషన్ జంతువుల సంక్షేమం కోసం పనిచేస్తుంది, ముఖ్యంగా భారతీయ పవిత్ర జంతువు ఆవు. ఇండోబంగ్లాదేశ్ సరిహద్దు నుండి రక్షించబడిన పశువులకు పునరావాసం కల్పించడానికి సరిహద్దు భద్రతా దళం (BSF)తో కలిసి పనిచేస్తున్న ఏకైక సంస్థ ఇది. హైదరాబాద్‌లో విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ధ్యాన్ ఫౌండేషన్ ప్రతినిధి ఈ విషయాన్ని వెల్లడిస్తూ, బంజారాహిల్స్‌లో నగరం మధ్యలో వస్తున్న ఈ కేంద్రం తమ స్థలమని మరియు 200 మంది వరకు ధ్యానం చేయడానికి వసతి ఉందని అన్నారు. ఇది ధ్యాన్ ఆశ్రమానికి చెందిన అశ్విని గురూజీ మార్గదర్శకత్వంలో విద్యార్థులు, గృహిణులు, న్యాయవాదులు, పాత్రికేయులు, వైద్యులు మరియు CEO లు అయిన వాలంటీర్ల ద్వారా యోగాలోని ప్రతి అంశాన్ని నేర్పుతుంది. అశ్విని గురుజీ మార్గదర్శకత్వంలో శాశ్వతమైన యవ్వనం & తెలివైన మనస్సు కోసం సనాతన్ క్రియ నుండి కొన్ని ప్రత్యేక సెషన్‌లను ఇది త్వరలో నిర్వహిస్తుంది.

అశ్విని గురూజీ వేదాల జ్ఞానానికి స్వరూపం. ఆయన గురుశిష్య పరంపరను దాని సంపూర్ణంగా అనుసరిస్తాడు, ఆయన యోగా ఒక సాధన, వ్యాపారం కాదని నమ్ముతాడు. 4,500 సంవత్సరాల క్రితం పతంజలి ఋషిచే నిర్దేశించబడిన యోగా యొక్క ప్రామాణికమైన మార్గం గురించి అవగాహనను వ్యాప్తి చేయడానికి పునాది కట్టుబడి ఉంది. IIM, బెంగుళూరు, ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం మరియు లండన్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలలో ఉపన్యాసాలు నిర్వహించడం, రహస్య విషయాలపై వ్యాసాలు రాయడం లేదా ఆధ్యాత్మిక విహారయాత్రల కోసం అన్వేషకులను తీసుకెళ్లడం వైదిక సంస్కృతిలో ప్రాముఖ్యమైన ప్రదేశాలు ఆయన మన చరిత్ర గురించి మనకు నిరంతరం జ్ఞానోదయం చేశాడు.



ధ్యాన్ ఫౌండేషన్ కుక్కలు, పక్షులు, ఆవులు, కోతులు మరియు అనేక ఇతర జంతువుల కోసం అనేక జంతు సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుంది. నేడు, ఇది 47కి పైగా ఆశ్రయాలను మరియు గౌశాలలను కలిగి ఉందిఇది 70,000 కంటే ఎక్కువ జంతువులకు సహాయం, సంరక్షణ, ఆహారం మరియు ఆశ్రయం అందిస్తున్నారు. యోగాలో ఉచితంగా శిక్షణ పొందాలనే ఆసక్తి ఉన్నవారు దయచేసి రోడ్ నంబర్ 10 బంజారాహిల్స్ హైదరాబాద్ 500034 వద్ద ఉన్న ధ్యాన్ ఫౌండేషన్‌ను సంప్రదించవచ్చు, Google లొకేషన్ పిన్ https://maps.app.goo.gl/tr6BEkzMCgFvgDys5?g_st=iw. మరింత సమాచారం కోసం, 8465005989, 9393468680కి సంప్రదించండి. మరింత సమాచారం కోసం ధ్యాన్ ఫౌండేషన్ వెబ్‌సైట్ Www.dhyanfoundation.com ను సందర్శించండి.

## ప్రధాని మోదీని కలుస్తాం..

పార్టీలను కలుపుకుని మోదీ దగ్గరకు వెళ్తామని వివరించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం మల్లు భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజల అవసరానికి సంబంధించి, రాష్ట్ర, దేశ ప్రజలకు తెలియాలని కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల అవసరాలు గురించి నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. కొన్ని రోజులుగా రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను కేంద్ర ప్రభుత్వం ఆక్షన్ మొదలు పెడుతుందని చెప్పారు. రేపు హైదరాబాద్ నగరంలో ఆక్షన్ జరగబోతుందని తెలిపారు.

**బొగ్గు ఉత్పత్తి పడిపోతుంది**

"బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రాష్ట్రాన్ని పాలించింది. తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులకు విఘాతం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం మాటలు ఉన్నాయి. దాదాపు నలభై రెండు వేల మంది ఉద్యోగస్తులు నేరుగా సింగరేణిలో పని చేస్తున్నారు, 26 వేల మంది ఔట్ సోర్సింగ్‌లో పని చేస్తున్నారు. ఇన్ని వేల మందికి ఉద్యోగాలు కల్పించే సంస్థ గురించి రాష్ట్ర ప్రజలకు తెలియాల్సి ఉంది. 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుంది. ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న 70 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి 2026కి పూర్తిగా పడిపోతుంది. బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని 2031, 32 వరకు నిలబెట్టుకోవాలన్న సింగరేణి కొత్త బొగ్గు గనులను సంపాదించుకోవాలి. లేదా సింగరేణి అనేది చరిత్ర లా నిలిచిపోతుంది. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ కాబట్టి, నేరుగా జీ 2 జీ చేయాలి. కేంద్రంలో ఉన్న బీజేపీ 1957 చట్టం ప్రకారం సవరణ తీసుకుని వచ్చి దేశంలో ఉన్న బొగ్గు గనులు అన్నింటినీ ఆక్షన్ ద్వారా నిర్వహించే విధానాన్ని తీసుకొచ్చింది. తెలంగాణ ప్రయోజనాల గురించి బీఆర్ఎస్ మాట్లాడటం సరికాదు" అని మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

**ఆ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు**

"కేంద్ర ప్రభుత్వం పెట్టిన బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన బీఆర్ఎస్ ఇప్పుడు మేము పదేళ్లు సింగరేణిని కాపాడమని మాట్లాడుతున్నారు. 2021 అక్టోబర్ 29వ తేదీన ఒక సమావేశం ఏర్పాటు చేశారు. నవంబర్ 5 న గత సీఎం కేసీఆర్ ఒక కోర్ కమిటీ నిర్వహించారు. కేసీఆర్ గోదావరి ప్రాంతాల గనులు తీసుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. రెండు కంపెనీలు బీఆర్ఎస్ పార్టీకి దగ్గరి వాళ్లవి కాబట్టి సింగరేణికి కాకుండా వాళ్లకు ఇచ్చేశారు. ఒరిస్సాలో బల్క్ ఈ బ్లాక్ అని ఉంది. దాని ఒక్కదానికి బిడ్ వేయాలని ప్రయత్నం చేశారు. ఇప్పుడు కూడా తెలంగాణ మీద ప్రేమ ఉన్నట్లు బీజేపీ మంత్రులు మాట్లాడుతున్నారు. తెలంగాణలో తలమానికంగా ఉన్న ఈ శాఖ మీ దగ్గరకు వచ్చింది. సింగరేణి తరపున రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలుస్తాం. రాష్ట్రంలో నిజంగా సమయం తీసుకుని ప్రధానిని, కిషన్ రెడ్డిని అందరం కలిసి కలుద్దాం. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా 0.5 పర్సంట్ చూపించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరతాం. ఆ రెండు బ్లాక్‌లు కూడ మేము అడుగుతాం ఆ రెండు సంస్థల సమయం కూడా మించి పోయింది కాబట్టి వాటిని ఇతర కంపెనీలకు ఆక్షన్ పెట్టకుండా అడుగుతాం. ఎవరో వ్యక్తి అంటున్నాడు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్ కానీ ఇంకా ఎవరైనా మాట్లాడటానికి, చర్చకు కాగితాలతో రావాలి" అని మల్లు భట్టి విక్రమార్క తెలిపారు..

## ఎన్ని మీడియాలు వచ్చినా పత్రికా సామ్రాజ్యానికి ఎదురు లేదు

సమాజంలో టీవీలు, సోషల్ మీడియా లాంటివి ఎన్ని వచ్చినా కూడా పత్రికా సామ్రాజ్యానికి ఎదురులేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మంలో జరుగుతున్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర తృతీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. సమాజంలో ఎన్ని ఆటుపోట్లు, నిర్బంధాలు ఎదురైనా ధైర్యం, నిబద్ధత, నిజాయితీతో పని చేస్తే తప్ప ఈ సమాజంలో మొనగాడ లేరని ఆయన అన్నారు. జర్నలిజం అనే వృత్తి కత్తి మీద సాము లాంటిదని అన్నారు. అన్నింటికీ ఎదుటి పనిచేయాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. స్వలాభం కోసం, స్వార్థం కోసం ఈ వృత్తినే దుర్వినియోగం చేయొద్దని సూచించారు. గౌరవం పెంచుకునేలా పనిచేయాలని అన్నారు. బాగా ఎదిగిన వారిని చూసి కురుకులు పరుగులు తీస్తూ, కంగారుపడుతూ ఉండవద్దని, వారిపట్ల అసూయ పడవద్దని అన్నారు. జర్నలిస్టులో నిర్వహించే పాత్ర బృహత్తరమైనదని అన్నారు. ఒక డాక్టర్ తప్పు చేస్తే రోగి మరణిస్తారని, ఒక ఇంజనీర్ తప్పు చేస్తే ప్రాజెక్టు దెబ్బతింటుందని, జర్నలిస్టులు తప్పు చేస్తే సమాజానికి నష్టం కలుగుతుందని అన్నారు. ప్రజలను చైతన్య పరిచే శక్తి జర్నలిస్టులకే ఉందని పేర్కొన్నారు. పత్రిక యాజమాన్యాలు, మీడియా యాజమాన్యాల నుంచి తమకు కొత్త ఇల్లు ఉన్నా కూడా సమాజ పితాని దృష్టిలో పెట్టుకొని వార్తలు రాయలన్నారు. జర్నలిస్టులకు నైతికత, నిబద్ధత, స్వీయ నియంత్రణ కలిగి ఉండాలన్నారు. నాడు స్వాతంత్ర్య పోరాటంలో పత్రికలదే కీలకపాత్ర అని, పత్రికల్లో వచ్చే వార్తలు కథనాలను చూసే ఉద్యమాలు నడిచాయని గుర్తు చేశారు. ఇప్పుడు పత్రిక, మీడియా రంగం సాంకేతికను అందిపుచ్చుకుందన్నారు. ఒకప్పుడు పత్రికలు, ఆ తరువాత టీవీలు, ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిందన్నారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచారము నమ్మదగినది కాదని, టీవీలు చూస్తున్నారని, ఆ సమాచారం నిజామా, కాదా అని పూర్తిగా నిర్ధారించుకునేందుకు తెల్లవారి పత్రికలను చదువుతున్నారని అన్నారు. పత్రిక సామ్రాజ్యానికి ఎదురులేదని అన్నారు. ఇక్కడ ఏ సంఘటన జరిగినా, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, కరోనా వచ్చినా ప్రాణాలు పణంగా పెట్టి పని చేస్తారని అన్నారు. ఆయా కార్యక్రమాలను మొట్టమొదటిసారిగా తామే కవర్ చేయాలనే తపనతో, పోలీసులు తమను నెట్టివేసినా చొచ్చుకుని వెళ్లి వార్తలను కవర్ చేస్తారని అన్నారు. మీ శ్రమ వృథాగా పోదని ఆయన అన్నారు. మీకున్న పాదన తను మర్చిపోకుండా ఒత్తిళ్ళకు గుడి కాకుండా పనిచేయాలని సూచించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా మీకు అండగా ఉంటానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమి చైర్మన్, ఐజేయు అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, ఐజేయు సెక్రటరీ జనరల్, మాజీ సెక్రటరీ జనరల్ దేవులపల్లి అమర్, రాష్ట్ర శాఖ అధ్యక్షులు నగునూరి శేఖర్, ప్రధాన కార్యదర్శి, కె విరహత్ అలీ, వివిధ జిల్లాల నుంచి వచ్చిన జాతీయ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా.. బోధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలి

- ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలి
- పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు పంపిణీ
- మేయర్ జక్క వెంకట్ రెడ్డి.

జయభేరి, మేడిపల్లి :



ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... విద్యార్థి దశలోనే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని



ఉన్నత చదువులు చదువుకొని లక్ష్యాన్ని సాధించాలని విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపారు. ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని చెప్పారు. పాఠశాల అభివృద్ధికి దాతల సహకారంతో పాటు నగర పాలక సంస్థ ప్రత్యేక నిధులు కేటాయించి కిచెన్ షెడ్, ప్రహరీ గోడ, చిల్డ్రన్స్ ప్లే ఏరియా, మరుగుదొడ్లు మొదలైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి అవసరమైతే విద్యా వాలంటీర్లను నియమించడానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోడిగే స్వాతి కృష్ణ గౌడ్, కొల్తూరి మహేష్, బచ్చ రాజు, కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, కో ఆప్షన్ జగదీశ్వర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, బండి సతీష్ గౌడ్, జావీద్ ఖాన్, యాసారం మహేష్, శ్రీనివాస్, కిరణ్ కుమార్, వెంకన్న, జోగి రెడ్డి, శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.




## విషాదం నింపిన ఈత సరదా...

జయభేరి, దేవరకొండ :

ఈత సరదా ఓ యువకుడి ప్రాణం తీసింది. సరదాగా కుటుంబ సభ్యులతో కలిసి ఈత కొడదామని వెళ్లిన ఓ యువకుడి మృతితో కుటుంబంలో విషాదఛాయలు మిగిలాయి. నేరేడు గొమ్ము మండలం వైజాగ్ కాలనీ వద్ద సాగర్ బ్యాక్ వాటర్ లో యువకుడు ప్రమాదవశాత్తు మునిగిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ పట్టణానికి చెందిన మహమ్మద్ మునిబుద్దిన్ (22) బుధవారం కుటుంబ సభ్యులతో కలిసి కృష్ణా జలాలను చూసేందుకు వెళ్లారు. యువకుడికి ఈత రాకపోవడంతో కృష్ణా జలాలలో గల్లంతయ్యాడు. బుధవారం రాత్రి వరకు గజ ఈతగాళ్లతో వెతకగా ఫలితం లేకపోయింది. గురువారం గజఈత గాళ్ల సాయంతో మృతదేహంను బయటకు తీశారు. మధ్యాహ్నం సమయంలో యువకుడి మృతి దేహం లభ్యమయింది. బాలుడి మృతదేహాన్ని బయటకు తీస్తున్న క్రమంలో కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి. పోలీసులు ఘటనా స్థలాన్ని చేరుకొని బాలుడు మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా చేశారు. శవ పరీక్ష నిమిత్తం దేవరకొండ ప్రాంతీయ దవాఖానకు తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు సతీష్ తెలిపారు





## దేవరకొండ మున్సిపల్ చైర్మన్ కలిసిన ఎల్ఐసి మేనేజర్ రాముచౌహాన్

జయభేరి, దేవరకొండ :

మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహని గురువారం ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సపావత్ రాము చౌహాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. దేవరకొండ మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ను శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎల్ఐసి ఆధ్వర్యంలో రూపొందించిన మిషన్ విజన్ సంచికను అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి ప్రజలకు, పాలసీదారులకు అందజేస్తున్న ఉత్పత్తులను మరియు సేవలను గురించి వివరించారు.

## జీవన నాణ్యతను మెరుగుపరచడానికి...

- కేశం పేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



జయభేరి, కేశంపేట :

జీవన నాణ్యతను మెరుగుపరచడానికి జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం. ఈ సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేశంపేట జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం రెండు NDD రౌండ్ల ద్వారా దేశంలోని ప్రతి బిడ్డను పురుగుల రహితంగా మార్చడానికి ఈ దినోత్సవం పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల ప్లాట్ఫారమ్ల ద్వారా వారి మొత్తం ఆరోగ్యం, పోషకాహార స్థితి, విద్య, జీవన నాణ్యతను మెరుగుపరచడానికి నులిపురుగుల నిర్మూలన దినోత్సవం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిత, స్థానిక ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీఓ, ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, హాస్పటల్ సిబ్బంది, ఏఎన్ఎం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ డిఓకు వినతి పత్రం అందజేసిన...

- కేతావత్ బాబురామ్ నాయక్

జయభేరి, దేవరకొండ :



విద్యా హక్కు చట్టం 2009 లోని జీవో నెంబర్లు 1,42,246,91 మరియు జి.వో నెం 91లోని సెక్షన్ 1(C), C&DSE Proc RC. No 780 లోని సెక్షన్ 8(1) ప్రకారం 25% శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలి. కేటాయించని ప్రభుత్వము చే గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్ గాని కార్పొరేటు స్కూల్ గాని ఇంటర్నేషనల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలి.
పాటించని యెడల పర్మిషన్ రద్దు చేయాలి అదే విధంగా పెనాల్టీ విధించాలి అని విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్ సేవ రత్న జాతీయ అవార్డు గ్రహీత FWO RTI రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ తెలంగాణ లంబాడి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడవత్ బాలాజీ నాయక్, TNSF నియోజవర్గ ఇన్చార్జ్ జె. జగన్ నాయక్ అన్నారు దేవరకొండ ఆర్డీవోకు వినతిపత్రం అందజేసినారు.
ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..
1) G.O.Ms.No.1 తేది :01011994 ప్రకారం ఐదు శాతానికి తగ్గకుండా లాభాలను మాత్రమే ఆశించాలి. వసూలు చేసిన ఫీజుల నుండి 50% మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలి. ప్రతి ఏడాది వార్షిక నివేదికలు, ఆడిట్ రిపోర్ట్ ను ప్రభుత్వానికి సమర్పించాలి.
2) G.O.Ms.No. 42 తేది: 30072010 ప్రకారం ఫీజులు పెంచాలంటే డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ (DFRC) అనుమతి తీసుకోవాలి. DFRC గా వ్యవహరిస్తారు.
3) G.O.Ms.No. 246 ప్రకారం పాఠశాలలా నిర్వహణలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలి. సిబియస్ఈ చట్ట ప్రకారం ప్రతి పాఠశాలలో "పేరెంట్ టీచర్ అసోసియేషన్" ఏర్పాటు చేసుకోవాలి. ఈ అసోసియేషన్ లో ఇద్దరు తల్లిదండ్రులకు భాగస్వామ్యం కల్పించాలి. వీరిని సంప్రదించిన తరువాతనే ఫిజులను పెంచాలి.
4) G.O.Mc.No.91 తేది: 06082009 ప్రకారం వన్ టైం ఫిజుగా అప్లికేషన్ రూ. 100, రిజిస్ట్రేషన్ ఫిజుగా రూ. 500, రిఫన్డబుల్ కాషన్ డిపాజిట్ రూ. 5000 లకు మిచకుండా తీసుకోవాలి. జీవో లోని సెక్షన్ 1(c) ప్రకారం పాఠ్య పుస్తకాలు, స్టేషనరి, యూనిఫాంలను స్కూల్ యాజమాన్యం సూచించే చోటే కొనాలన్న కచ్చితమైన నిబంధనలేమి పెట్టరాదు. వీటి అమ్మకాలను పాఠశాలలలో కౌంటర్లు ఏర్పాటు చేయరాదు. విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చిన షాపులో కొనుగోలు చేయవచ్చు.
5) C&DSE Proc Rc.No. 780 తేది:16082013 సెక్షన్ 8(1) ప్రకారం పాఠశాలల బోర్డులపై ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలంపియాడ్, కాన్స్ ప్ట్, ఈటెక్నో, ఈ శాస్త్ర అన్న తోకలేవి తగించరాదు. కేవలం పాఠశాల అని మాత్రమే బోర్డుపై ఉంచాలి.
6) విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25% సీట్లు కేటాయించబడింది. పిల్లల వయస్సు 6 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందిన ప్రైవేట్ విద్యా సంస్థలలో నివాసం ప్రాంతం నుండి 1కిలో మీటర్ పరిధిలోని పాఠశాలలు 10 పాఠశాల వరకు నమోదు చేసుకోవచ్చు. లాటరీ పద్ధతిలో ఆయా పాఠశాలల లో సీట్లు కేటాయించబడుతుంది. 1వ. తరగతి చేరికతో ప్రారంభమై పిల్లలు చదువు 8వ తరగతి వరకు అదే పాఠశాలలో కొనసాగుతుంది. పాఠ పుస్తకాలు పాఠశాల యూనిఫాం తదితరులు ఉచితంగా పాఠశాల వారే ఇవ్వాలి.. ఇందు ఖర్చు మొత్తం ప్రభుత్వం ప్రైవెట్ పాఠశాల వారికీ ఇస్తారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర

జయభేరి, దేవరకొండ :

మున్సిపల్ స్థాయిలో ప్రజావాణి, రాబోయే వర్షాకాలంలో తీసుకుపోయే చర్యల గురించి అమ్మ ఆదర్శ పాఠశాలలను నల్లగొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ పూర్ణచంద్ర గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దేవరకొండ పరిధిలోని అమ్మ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. అదేవిధంగా పాఠశాలల్లో పెండింగ్ లో ఉన్న పనుల వివరాలను ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అమ్మ ఆదర్శ కమిటీలు పనిచేయాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలల్లో యూనిఫార్మ్స్, పుస్తకాలు అందజేత పూర్తయిందని, పాఠశాలల్లో ఇంకా ఏవైనా వసతులు కావాలన్నా వెంటనే పూర్తి చేయాలని అందుకు సంబంధించిన బడ్జెట్ ను విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆడిషనల్ కలెక్టర్ తెలిపారు. వీరి వెంట మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, ఏఈ రాజు, మునిసిపల్ సిబ్బంది నీల రవి, యాద రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి జన్మదినం శుభాకాంక్షలు

- ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



జయభేరి, దేవరకొండ :

మాజీ మంత్రి వర్యులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానా రెడ్డి జన్మదినం సందర్భంగా హైద్రాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. వారితో పాటు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఉన్నారు.

## ఎమ్మెల్యే బాలు నాయక్ ను కలిసిన ఎల్ఐసి మేనేజర్ రాముచౌహాన్



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ను గురువారం ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ సపావత్ రాము చౌహాన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ ఎల్ఐసి ఆధ్వర్యంలో రూపొందించిన మిషన్ విజన్ సంచికను అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసి ప్రజలకు, పాలసీదారులకు అందజేస్తున్న ఉత్పత్తులను మరియు సేవలను గురించి వివరించారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా శ్రీ గణేష్ ప్రమాణ స్వీకారం

జయభేరి, హైదరాబాద్:

హైదరాబాద్ అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే గా గణేష్ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే గా గణేష్ తో ప్రమాణ స్వీకారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేయించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్ధిల్ల శ్రీధర్ బాబు, , హైదారాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ,ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.



## 11వ వార్డులో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని 11 వ వార్డులో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బుధవారం మున్సిపల్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.కాలనీలో ఉన్న ఖాళీ స్థలాలను పరిశీలించి,వార్డులో ఉన్న పలు సమస్యలను కాలనీ వాసులకు అడిగి తెలుసుకున్నారు.వెంటనే సంబంధిత అధికారులకు అభివృద్ధి పనులకు ఆదేశించారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సొంత కాలనీలో కూడా సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం చేపట్టలేదని ,కాలనీలో డ్రైనేజీ, సిసి రోడ్లు నిర్మానాణికి కావలసిన నిధులు మంజూరు చేయించే బాధ్యత తనదని భరోసానిచ్చారు.విధిలో ఉన్న పాత స్తంభాలను తొలగించి, కొత్త స్తంభాలను వేయాలని విద్యుత్ శాఖ అధికారులకు,మురికి కాలువలు వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.వార్డులో వర్షపు నీరు నిల్వ కాకుండా అధికారులు తాగు జాగ్రత్తలు తీసుకోవాలని,రానున్న వర్షకాల దృష్ట్యా ముందుగా ప్రతి స్తంభానికి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు యునుస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, స్థానిక కౌన్సిలర్ సలహాదారులు తౌఫిక్, షేక్ నజ్మబేగం, మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి, ఏఈ,స్థానికులు పాల్గొన్నారు.



## ఉపద్యాయుడి సేవలు చిరకాలం గుర్తుంటాయి: జగన్ గౌడ్




**జయభేరి, మేడ్చల్ :**

పదవీ విరమణ ప్రతి అధ్యాపకుడికి తప్పనిసరని తన పదవీ కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయని మేడ్చల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గౌరరం జగన్ గౌడ్ అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిదిలోని అత్వెల్లి నారెడ్డి సునందా నందారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బుధవారం ప్రధానోపాధ్యాయుడు రామారావు పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్, గడప నవీన్, వాసుదేవ రెడ్డి, జకట ప్రేమ్ దాస్, బాల్ రెడ్డి, రాఘవ రెడ్డి, తిరుమల్లేశ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూతన ఆలోచనలను ఆవిష్కరించాలి



**జయభేరి, మేడ్చల్ :**

విద్యార్థులు నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించి వాటిని అమలు చేసి సమాజానికి అందించాలని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని మల్లారెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం కేంబ్రిడ్జ్ ఇంగ్లీష్ ఎంపవర్ సీ 1 లెవల్ మరియు సిస్కో సీ సర్టిఫికేషన్ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లారెడ్డి బ్రేన్ ఎంటర్ప్రైజెస్ సంస్థ స్ట్రాటెజిక్ అడ్వైజర్ తేజారాజుతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు అవార్డులు,సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తమ నైపుణ్యం వెలికితీసి సమాజంలో మంచి గుర్తింపు సాధించాలని, ఉన్నత స్థానాల్లో నివాలని కోరారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు ఆలోచనలు మారాలని, ఉత్తమ మహిళా ఇంజనీర్లుగా, ఎంటర్ప్రెన్యూర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు కళాశాల కార్యదర్శి మహేందర్రెడ్డి, ప్రిన్సిపాల్ మాధవిలత విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వర్షా కాలం కారణంగా మరమ్మత్తులు



**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ పరిధిలో భీంరెడ్డి నగర్, IICT, వివిధ కాలనీ రోడ్ మరమ్మతులను పరిశీలిస్తున్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5th డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి. ఈ సందర్భంగా పద్మారెడ్డి వర్షాకాలం కారణంగా త్వరతగతిన మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పబ్బు సత్యనారాయణ, కరుణాకర్, రాములు, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టం 2009

## ప్రైవేట్ విద్యాసంస్థలు-ఫీజుల వివరాలు

- కొర్ర కిషన్ నాయక్, ఎఫ్ హెచ్ ఓ, ఆర్ టి ఐ రాష్ట్ర అధ్యక్షులు

**జయభేరి, దేవరకొండ :**




జీవో ఎమ్ ఎస్ నెంబర్ 1) తేది :01011994 ప్రకారం ఐదు శాతానికి తగ్గకుండా లాభాలను మాత్రమే ఆశించాలి. వసూలు చేసిన ఫీజుల నుండి 50% మొత్తాన్ని ఉపాధ్యాయులకు వేతనాలుగా చెల్లించాలి. ప్రతి ఏడాది వార్షిక నివేదికలు, ఆడిట్ రిపోర్ట్ ను ప్రభుత్వానికి సమర్పించాలి.

2).జీవో ఎమ్ ఎస్ నెంబర్ 42 తేది: 30072010 ప్రకారం ఫీజులు పెంచాలంటే డిస్ట్రిక్ట్ ఫీ రెగ్యులేషన్ కమిటీ (డిఎఫ్ ఆర్ సి) అనుమతి తీసుకోవాలి. డిఎఫ్ ఆర్ సిగా వ్యవహరిస్తారు.

3).జీవో ఎమ్ ఎస్ నెంబర్ 246 ప్రకారం పాఠశాలలా నిర్వహణలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలి. సి



బియస్ఈ చట్ట ప్రకారం ప్రతి పాఠశాలలో "పేరెంట్ టీచర్ అసోసియేషన్ " ఏర్పాటు చేసుకోవాలి. ఈ అసోసియేషన్ లో ఇద్దరు తల్లిదండ్రులకు భాగస్వామ్యం కల్పించాలి. వీరిని సంప్రదించిన తరువాతనే ఫిజులను పెంచాలి.

4) జీవో ఎమ్ ఎస్ నెంబర్ 91 తేది:06082009 ప్రకారం వన్ టైం ఫిజుగా అప్లికేషన్ రూ. 100,రిజిస్ట్రేషన్ ఫిజుగా రూ. 500, రిఫన్డబుల్ కాషన్ డిపాజిట్ రూ. 5000 లకు మిచకుండా తీసుకోవాలి. జీవో లోని సెక్షన్ 1(c) ప్రకారం పాఠ్య పుస్తకాలు, స్టేషనరి, యూనిఫాంలను స్కూల్ యాజమాన్యం సూచించే చోటే కొనాలన్న కచ్చితమైన నిబంధనలేమి పెట్టరాదు. వీటి అమ్మకాలను పాఠశాలలలో కౌంటర్లు ఏర్పాటు చేయరాదు. విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చిన షాపులో కొనుగోలు చేయవచ్చు.

5) సి అండ్ డి ఎస్ సి ఆర్ సి నెంబర్ 750 తేది:16 082013 సెక్షన్ 8(1) ప్రకారం పాఠశాలల బోర్డులపై ఇంటర్నేషనల్, ఐఐటీ, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఈటెక్నో, ఈ శాస్త్ర అన్న తోకలేవి తగించరాదు. కేవలం పాఠశాల అని మాత్రమే బోర్డుపై ఉంచాలి.

6) విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి ప్రైవేట్ పాఠశాలలో 25% సీట్లు కేటాయించ బడింది. పిల్లల వయస్సు 6 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం అనుమతి పొందిన ప్రైవెట్ విద్యా సంస్థలలో నివాసం ప్రాంతం నుండి 1కిలోమీటర్ పరిధిలోని పాఠశాలలు 10 పాఠశాల వరకు నమోదు చేసుకోవచ్చు. లాటరీ పద్దతిలో ఆయా పాఠశాలల లో సీట్లు కేటాయించబడుతుంది. 1వ. తరగతి చేరికతో ప్రారంభమై పిల్లలు చదువు 8వ తరగతి వరకు అదే పాఠశాలలో కొనసాగుతుంది. పాఠ పుస్తకాలు పాఠశాల యూనిఫాం తదితరులు ఉచితంగా పాఠశాల వారే ఇవ్వాలి.. ఇందు ఖర్చు మొత్తం ప్రభుత్వం ప్రైవెట్ పాఠశాల వారికీ ఇస్తారు అని వెల్లడించారు.

## నూలి పురుగుల నివారణ ఆవగానతోనే సాధ్యం

- మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహా

**జయభేరి, దేవరకొండ :**



జాతీయ నూలి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బేరి రెబెకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, కౌన్సిలర్ గాజుల మురళి గారితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.విద్యార్థులకు నూలి పురుగుల నివారణ మాత్రలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2015లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఇది భారత దేశంలో అతిపెద్ద సింగిల్‌డే ప్రజారోగ్య కార్యక్రమాలలో ఒకటిగా నిలిచిందని అన్నారు. ఈ నూలి పురుగులు వార్మ్ ఇన్ఫెక్షన్లు రక్తహీనత, పోషకాహార లోపం, బలహీనమైన మానసిక మరియు శారీరక అభివృద్ధిని కలిగిస్తాయని ఆయన గుర్తు చేశారు. నూలిపురుగుల సమస్య వల్ల పిల్లల ఆరోగ్యం, విద్యపై తీవ్రమైన ముప్పు కలిగించవచ్చు ఆయన గుర్తు చేశారు. ఒక అధ్యయనం ప్రకారం వ్యాధి సోకిన పిల్లలు తమ చదువులపై దృష్టి పెట్టలేరు మరియు వారు తమ రోజువారీ కార్యకలాపాలను నిర్వహించడం చాలా కష్టంగా ఉంటుందని నిర్ధారణ అయింది కావున ప్రతి విద్యార్థి ఈ నూలి పురుగుల నివారణ మాత్రలు సేవించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బేరి రెబెకా మాట్లాడుతూ ఈ వ్యాధి పిల్లలను పట్టిపీడించే అనారోగ్య సమస్యల్లో నులుపురుగులు ప్రధానమైనవి అని అన్నారు.ఈ పురుగులు పిల్లల పొట్టలో చేరి మేలిపెడుతూ వారి ఎదుగుదలను శాసిస్తుంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.


## SBI SUHC యూనియన్ డే

**జయభేరి, దేవరకొండ :**



SBI SUHC యూనియన్ డే వేడుకలు Com Y తారక్ నాథ్ జ్ఞాపకార్థం 20వ వర్ధంతి నీ పురస్కరించుకొని స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ శాఖ నందు యూనియన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించినారు. వై తారకనాథ్ 20వ వర్ధంతిని పురస్కరించుకొని మహిళా వృద్ధాశ్రమమునందు నల్గొండ AO module OBC ఆర్గనైజింగ్ సెక్రటరీ NVT, బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఫణిధర్ సిబ్బందితో కలిసి వృద్ధులకు పండ్లు, బాదంపాలు, బ్రెడ్డు, పంపిణీ చేసినారు. అనంతరం NVT మాట్లాడుతూ యూనియన్ కోసం ఎన్నో త్యాగాలు చేసి మన హక్కులకై పోరాడిన కామ్రేడ్స్ ని మరవరాదని, వారి ఆశయ సాధనకై బ్యాంకు ఉద్యోగులు ఎప్పుడు ముందుండాలని అన్నారు. పై తారకనాథ్ గారు యూనియన్ కోసం, కామ్రేడ్స్ కోసం అహర్నిశలు కష్టపడి మన కామ్రేడ్స్ కి ఎన్నో బెనిఫిట్స్ తెచ్చి పెట్టినారు అలాంటి కామ్రేడ్ కి జోహార్లు జోహార్లు. అనంతరం యూనియన్ డే శుభాకాంక్షలు బ్యాంకు కామ్రేడ్స్ కి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ గోపాలకృష్ణ, పాండు నాయక్, చరణ్, ప్రశాంత్, శాంతా నాయక్, వెంకన్న, శ్రీధర్, జ్ఞానవర్ధన్, రాజకుమార్, చక్రపాణి, వెంకట్, డాన్స్ మాస్టర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.



## బంగారం దుకాణంలో దొంగల హల్ చల్

- షాపు యజమనిపై కత్తితో దాడి..
- నగదు చోరీ చేసిన దుండగులు

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మున్సిపల్ పట్టణంలోని జగదాంబ జ్యువెల్లరీ షాపులో పట్టపగలే దొంగలు దోపిడికి పాల్పడ్డారు. పోలీస్ స్టేషన్ పక్కనే గల జగదాంబ జ్యువెల్లరీ షాపులో గుర్తు తెలియని దుండగులు బుర్కా ధరించి షాపు యజమాని శేశారంపై కత్తితో దాడి చేశారు. అతడి చాతీపై పొడిచి షాపులోని నగలను తన బ్యాగ్ లో వేయమని అరిచాడు . అనంతరం నగల షాపులోని బంగారు అభరణాలను దోచుకువెళ్లారు. దుకాణానికి వచ్చిన ఇద్దరు దుండగుల్లో ఒకరు బుర్కా ధరించాడు. వారు పల్సర్ బైక్ పై వచ్చారు. బంగారం దుకాణంలో చోటు చేసుకున్న ఘటనపై సిసి ఫుటేజీలో రికార్డ్ అయ్యాయి. దీంతో దుండగుల ఫోటోలు వెలుగు చూశాయి. షాపు యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడ చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ ఆదర్శం

- మెడిసిన్ విద్యార్థి చదువుకి BLR చారిటబుల్ ట్రస్ట్



**జయభేరి, కాప్రా :**

ఆర్థిక సహాయం రాష్ట్ర BC రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా అందజేత. ఉప్పల్ నియోజకవర్గం లో సీటు సాధించిన పేద విద్యార్థులకు మెడిసిన్ ఫీజు కడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి అభినందించిన మంత్రి. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రిపురం కాలనీకి చెందిన పెరపు నర్సింహం దేవమని దంపతుల కుమారుడు ప్రశాంత్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో 3 వ సంవత్సరం చదువుతున్నాడు. మెడిసిన్ చదువు చదివే స్థోమత లేక ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకున్న BLR చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ గారి చేతుల మీదుగా మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. BLR చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెడిసిన్ సీటు సాధించిన వారికి 5 సంవత్సరాలకు అయ్యే ఫీజు మొత్తం చెల్లిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో BRS నాయకులు నేమూరి మహేష్‌గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి , విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాలు.. యూనిఫామ్ లు పంపిణీ

**జయభేరి, ఉప్పల్ :**





నాచారం డివిజన్లోని అన్నపూర్ణ కాలనీ వెస్లీ పాఠశాలలో గురువారం విద్యార్థులకు పుస్తకాలు మరియు యూనిఫామ్ లు పంపిణీ చేయడానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి విచ్చేసి పంపిణీ ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు మంచినీరు సరఫరా సరిగ్గా లేదని తెలియజేయడంతో తక్షణమే జలమండలి జనరల్ మేనేజర్ తో మాట్లాడి సమస్య పరిష్కరించమని ఎమ్మెల్యే సూచించడం జరిగింది. అలాగే పాఠశాలలో ఒక టీచర్ కొరత ఉందని కోరడంతో ప్రైవేట్ టీచర్ ని కూడా ఏర్పాటు చేస్తానని ఎమ్మెల్యే గారు హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థులకు నులిపురుగుల టాబ్లెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రేటర్ బారాసా నాయకులు సాయి జన్ శేకర్, మల్లేష్ యాదవ్, మేకల ముత్యంరెడ్డి, విట్టల్ యాదవ్, రామచందర్, దాసరి కర్ణ, వేముల మారయ్య, ప్రీతి రెడ్డి, గుండు రమేష్, మక్తల్, శేఖర్ గౌడ్, అశు, కట్ట బుచ్చన్న గౌడ్, దానం పాండు నాయక్, రామరాజు, రాజిరెడ్డి, అశోక్, యాదగిరి, లడ్డు, శివ, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, అనిల్, ఫైజ్, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాలలు వారం రోజులు గడుస్తున్న ఇంకనూ పనులు

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయభేరి, జయశంకర్ భూపాలపల్లి:**

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక సదుపాయాలు కల్పన పనులను ఈ నెల 27వ తేదీ వరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తు పనుల పురోగతిపై విద్యా, పంచాయతీరాజ్, గిరిజన ఇంజనీరింగ్, టిజిఈడబ్ల్యుఐడిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలో 265 పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మత్తుల పనులు పర్యవేక్షణకు పంచాయతీరాజ్, గిరిజన, టిజిఈడబ్ల్యుఐడిసి ఇంజనీరింగ్ శాఖలకు అప్పగించినట్లు తెలిపారు. మండలాల వారిగా పనులను పురోగతిని అడిగితెలుసుకున్న ఆయన ఈ నెల 27వ తేదీ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలు పునఃప్రారంభమై వారం రోజులు గడుస్తున్న ఇంకనూ పనులు పూర్తీ కాకపోవడం పై అసంతృప్తి వ్యక్తం చేశారు. మరమ్మత్తులకు 14.21 కోట్ల రూపాయలకు పరిపాలనా పరమైన అనుమతులు మంజూరు చేశామని అన్నారు. మరమ్మత్తులు పూర్తయిన అన్ని పాఠశాలల్లో తక్షణమే రంగులు వేసి సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఇంకా ఎక్కడైన పనులు ప్రారంభించపోయినట్లయితే తక్షణమే ప్రారంభించాలని, పనుల ప్రగతిపై నివేదికలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులపై మరింత ఫోకస్ చేయాలని వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరింత వేగంగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.

## రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మోతే వెంకట్ రెడ్డి



**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (TUWJ IJU) రాష్ట్ర తృతీయ మహాసభల్లో జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికల్లో.. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుంచి రాష్ట్ర కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మోతే వెంకట్ రెడ్డి అన్నకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. అదేవిధంగా మన జిల్లా నుంచి రాష్ట్ర యూనియన్ కు గత 16 సంవత్సరాలుగా కోశాధికారిగా సేవలందించడమే కాకుండా మేడ్చల్ జిల్లా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా యూనియన్ పటిష్టతను నిరంతరం సేవలందించిన కోలన్ మహిపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఆయన మార్గ నిర్దేశంలో మేడ్చల్ జిల్లా యూనియన్ ను అందరూ కలిసి మరింత ముందుకు తీసుకుపోదామని కోరుకుంటూ.. మైపాల్ రెడ్డి అన్న నిర్వర్తించిన రాష్ట్ర కోశాధికారి బాధ్యతలను తిరిగి మన జిల్లాకే రావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నాం.

# నులిపురుగు నివారణకు ట్యాబ్లేట్

**జయభేరి, ఉప్పల్ :**

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమము లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి. రామాంతపూర్ డివిజన్, ప్రభుత్వ పాఠశాల లో (ZPHS) జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, వారితో పాటుగా స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి, మాజీ కోర్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రధానంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నిర్మూలన యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం జరుపుకుంటారు. పిల్లలు, కౌమారదశలో ఉన్నవారిలో సాధారణంగా పరాన్నజీవి పేగు పురుగులు అని పిలువబడే సాయిల్‌ట్రాన్స్‌మిటెడ్ హెల్మిన్త్స్ (STH) యొక్క ప్రాబల్యాన్ని తగ్గించడం ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఉద్దేశం. వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం, వండని, కలుషితమైన ఆహారం, మిఠాయిలు, జంక్ ఫుడ్ తీసుకోవడం వంటి వివిధ కారణాల వల్ల పిల్లల్లో వార్మ్ ఇన్ఫెక్షన్ ఏర్పడుతుంది.



నులిపురుగు నివారణకు ట్యాబ్లేట్ లను పిల్లలకు అందించారు. ఆలాగే పుస్తకాలను పిల్లలకు పంపిణి చెసారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సౌందర్య లతా, హెడ్ మాస్టర్ లతా, జిహెచ్ఎంసీ ఆధికారులు DE చందన, బిఅర్ఎస్ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి, బాబు యాదవ్, బివి చారి, ముస్తాక్, జహంగీర్, సురం శంకర్, చాంద్ పాషా, బొసాని పవన్, ప్రశాంత్ గౌడ్, రామసహాయం శ్రీనివాస రెడ్డి, కొప్పు నర్సింగ్ రావు, జంగయ్య, తుట్ నరసింహ, మందపాటి శ్రీనివాస్ రెడ్డి, ఆలే రమేష్, శ్రీకాంత్ గౌడ్, రవి కుర్న లక్ష్మి, అరవింద్ నగర్ లక్ష్మి, రేణుక, మహేందర్, చేగురి శ్రీను, రామక్రిష్ణ రెడ్డి, మధు ముత్యాల, ప్రవీణ్, అనంద్ యాదవ్ ఉప్పల్ ప్రాథమిక అరోగ్య కేంద్రం నుంచి ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


# నీట్ పేపర్ లీకేజీ పెద్ద కుంభకోణం



- సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి
- ఘట్ కేసర్ లో సీపీఎం మండల కార్యదర్శి ఎన్ సబిత నిరసన

**జయభేరి, ఘట్ కేసర్ :**

బిజెపి పాలిత రాష్ట్రాలు నీట్ పరీక్ష రాసిన విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని కేంద్ర విద్యా శాఖ అధికారులు బిజెపి నాయకుల కుమ్మక్కుతో జరిగిన ఈ అతిపెద్ద కుంభకోణంపై ప్రధాని మోడీ దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పి నీటి పరీక్షలు తిరిగి నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి ఎన్ సబిత డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఘట్కేసర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం కార్యకర్తలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎన్ సబిత మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ వ్యవహారంపై అక్షయ అనే విద్యార్థి సుప్రీంకోర్టును ఆశ్రయించిందని కేంద్ర బిజెపి నేతలు కేంద్ర విద్యా శాఖ అధికారులు కుమ్మక్కై పేపరు లీకేజీ వ్యవహారానికి పాల్పడ్డారని ఫిర్యాదులో ఉందన్నారు.
ప్రత్యేకించి బిజెపి పాలిత రాష్ట్రాలైన హర్యానా గుజరాత్ బీహార్ వంటి రాష్ట్రాల్లో పేపర్ లీకేజీలు జరిగాయన్నారు నీటి పరీక్ష పేపర్ లీకేజీ అయిన తర్వాత బీహార్లో 30 నుంచి 40లక్షలు వసూలు చేసిన 13మందిని బీహార్ పోలీసులు అరెస్ట్ చేశారని చెప్పారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని వెంటనే రద్దు చేయాలన్నారు దేశవ్యాప్తంగా సుమారు 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర బిజెపి పాలకులు చెలగాటమాడుతున్నారని విమర్శించారు ప్రధాని ఈ పేపర్ లీకేజీ వ్యవహారంపై మౌనం వీడి దేశ ప్రజలకు విద్యార్థి లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు నీటి పరీక్ష నిర్వహించే బాధ్యత రాష్ట్రాలకే వదిలేయాలని ఆమె డిమాండ్ చేశారు రాష్ట్రాలకు నీటి పరీక్ష నిర్వహించే అర్హత కల్పిస్తేనే పారదర్శకత ఉంటుందని చెప్పారు విద్యార్థులు ఎవరు ఆందోళన చెందకుండా బిజెపి కేంద్ర విద్యా శాఖ అధికారులు యొక్క దుర్మార్గ నీతిని ఖండించాలన్నారు సుప్రీంకోర్టు జడ్జి తో న్యాయ విచారణ జరించాలని ఆమె డిమాండ్ చేశారు. సిపిఎం విద్యార్థులందరికీ అండగా నిలుస్తుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు కడమంచి యాదగిరి, కొయ్యడ చంద్రమోహన్, ఆర్ శ్రీనివాస్, జి నాగమణి, కే నీరజ రెడ్డి, ఆర్ నరసింహ, లక్ష్మి, లత, పోచయ్య తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే బీర్లకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలి

- బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమ

**జయభేరి, మేడిపల్లి, జూన్ 20 :**

తెలంగాణ రాష్ట్ర విప్,ఆలేరు ఎమ్మెల్యే,బీసీ సామాజికవర్గానికి చెందిన బీర్ల అయిలయ్యకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని బోడుప్పల్ నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప కురుమ డిమాండ్ చేశారు. గురువారం బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని తన కార్యాలయంలోవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అసమర్థ పాలన కారణంగా 2014 నుంచి ఆలేరు నియోజకవర్గంలో అభివృద్ధిలో వెనకబడిందని మండిపడ్డారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన బీర్ల అయిలయ్యను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించేందుకు బీఆర్ఎస్ లోని బడా నేతలంతా ఏకమైనా..ప్రజలు ఆయనకు మద్దతుగా నిలిచారన్నారు. రాష్ట్రంలో 55 లక్షలకు పైగా జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గానికి చెందినవాడన్నారు.1940లో కాంగ్రెస్ ను రాష్ట్రంలో మొదటిసారిగా కొల్లూరి మల్లప్ప కురుమ ప్రారంభించి అధ్యక్షుడిగా కొనసాగాడని, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ త్యాగాలను గుర్తించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కురుమ సామాజిక వర్గంతో ముడిపడి ఉందని, అసెంబ్లి ఎన్నికల్లో గొల్లకురుమలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. వారి ప్రతినిధిగా ఉన్న బీర్ల అయిలన్న కు మంత్రి వర్గంలో అధిష్టానం అవకాశం ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు.

## కాన్సుల్ ఆఫ్ ఇండియా అవార్డులను ప్రదానం

- USAలోని తెలుగు వ్యాపార వేత్తలకు వ్యాపార నైపుణ్యానికి గాను సత్కారం
- భారత దేశ్ కాన్సుల్ జనరల్ డిసి మంజునాథ్ చేతులమీదుగా తెలుగు టైమ్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డులు
- అమెరికాలో తెలుగువారు చాలా బలమైన వర్గం. USAలో చదువుతున్న భారతీయుల్లో 40% తెలుగువారే. USAలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భాష తెలుగు. USAలో అత్యధికంగా మాట్లాడే భారతీయ భాషలలో తెలుగు మూడవది. అమెరికాలో దాదాపు 10 లక్షల మంది తెలుగువారు నివసిస్తున్నారు.




**జయభేరి, హైదరాబాద్, జూన్ 20 :**

తెలుగు టైమ్స్, గత 21 సంవత్సరాలుగా USAలోని తెలుగు ప్రవాసులకు సేవలందిస్తున్న ఒక ప్రచురణ, అమెరికా లోని డల్లాస్‌లో తెలుగు పారిశ్రామికవేత్తలకు 2024 సంవత్సరానికి బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డులను ప్రధానం చేసింది. భారత దేశ్ కాన్సుల్ జనరల్ డిసి మంజునాథ్ చేతులమీదుగా తెలుగు టైమ్స్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డులు ప్రధానం. ముఖ్య అతిథిగా భారత కాన్సుల్ జనరల్ డి సి మంజునాథ్ పాల్గొన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థలో తెలుగు సమాజం పాత్రను ఆయన ప్రశంసించారు. భారతదేశానికి సంవత్సరానికి పెరుగుతున్న ప్రవాసాంధ్రులు పంపిస్తున్న డబ్బులు ( రెమిటెన్స్‌లు). తెలుగు సమాజానికి సేవ చేస్తున్న తెలుగు టైమ్స్‌ను కూడా ఆయన అభినందించారు. అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ సలహాదారు IT&C, J. A చౌదరి, తన పదవీకాలంలో STPI (సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా) హైదరాబాద్ నుండి అనేక మంది IT నిపుణులు ఎలా లబ్ది పొందారో గుర్తుచేసుకున్నారు. వారి విజయం, శ్రేష్టత కోసం పారిశ్రామికవేత్తలను అభినందించారు. అవార్డు విజేతలు శ్రీకాంత్ గడ్డం, ERPA యొక్క CEO, కొలంబస్ ఓహియో IT సర్వీసెస్ కేటగిరీ, దయాకర్ పుస్కూర్, CEO డల్లాస్ వెంచర్ క్యాపిటల్ వెంచర్ క్యాపిటల్, ఇన్వెస్ట్‌మెంట్ కేటగిరీ, డాక్టర్ యోగి చిమటా, డల్లాస్ రెనల్ గ్రూప్, డల్లాస్ హాస్పిటల్స్ అండ్ హెల్త్‌కేర్ కేటగిరీ, అనిల్ సుంకర, నిర్మాత AK ఎంటర్‌టైన్‌మెంట్స్, డల్లాస్, TX సినిమా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్, బాలా ఇందుర్తి ప్రెసిడెంట్ శంకర్ నేత్రాలయ, అట్లాంటా, GA కమ్యూనిటీ సర్వీస్, గీతా దమ్మన్న CEO దమ్మన్న లా, డల్లాస్, TX లీగల్, Mr రమేష్ గాదిరాజు, A2B స్వీట్స్ & రెస్టారెంట్లు, హాస్పిటాలిటీ, Mr కిరణ్ పాశం, అధ్యక్షుడు స్ప్లాష్ BI, అట్లాంటా, GA IT ఉత్పత్తుల అభివృద్ధి, Mr విజయ్ బొర్రా CEO DFW ల్యాండ్స్, డల్లాస్, TX రియల్ ఎస్టేట్, Mr మహేశ్వర KAS CEO, KK సాఫ్ట్‌వేర్ అసోసియేట్స్, కొలంబస్ OH IT స్టాఫింగ్.
తెలుగు టైమ్స్ ఎడిటర్, సీఈఓ చెన్నూరి వెంకట సుబ్బారావ్ తన స్వాగతోపన్యాసం చేస్తూ, తెలుగు టైమ్స్ గత సంవత్సరం తెలుగు వ్యాపార వర్గాల వ్యాపార నైపుణ్యాన్ని గుర్తించి, వారి ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. USAలో తెలుగు వారు చాలా బలమైన కమ్యూనిటీ. అమెరికాలో దాదాపు పది లక్షల మంది తెలుగువారు నివసిస్తున్నారు. అమెరికాలోని భారతీయ విద్యార్థుల్లో 40 శాతం మంది తెలుగువారే. USAలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భాష తెలుగు. తెలుగు మాట్లాడే ప్రజలు USAలో అతిపెద్ద జాతి సమూహం. తెలుగువారు అనేక రెస్టారెంట్లు, థియేటర్లు నడుపుతున్నారు. అమెరికాలో తెలుగు సినిమాలు ఒక్కరోజు ముందే విడుదలవుతాయి. USAలో మరిన్ని హిందూ దేవాలయాలు వచ్చాయి. రెండు తెలుగు రాష్ట్రాలు అమెరికాతో ఉన్నంత బలమైన సంబంధాలు భారతదేశంలో ఏ రాష్ట్రానికీ లేవు. ఇరు దేశాల బంధం యొక్క బలం ప్రజల మధ్య సంబంధాలు, బలమైన ప్రజాస్వామ్యం, భాగస్వామ్య విలువలు, కాబట్టి ఇలాంటి చొరవ అవసరమని మేము భావించామని ఆయన అన్నారు. ముఖ్యంగా Y2K తర్వాత సాంకేతిక రంగంలో తెలుగు డయాస్పోరా ప్రాతినిధ్యం పెరగడమే తెలుగు జనాభా పెరుగుదలకు కారణమని చెప్పవచ్చు. "తెలుగు టైమ్స్ భారతీయఅమెరికన్ ప్రయాణంలో అంతర్భాగంగా ఉన్న వేలాది మంది పాఠకుల కోసం సేవలనందిస్తుందని," సుబ్బా రో జోడించారు. ఈ అవార్డుల వేడుక మొదట జూన్ 2023లో శాన్ ఫ్రాన్సిస్కోలోని మిల్పిటాస్‌లో జరిగింది. ఇప్పుడు రెండవసారి జూన్ 2024లో డల్లాస్, TXలో జరిగింది.



# రోజూ పావుగంటసేపు యోగా చేస్తే చాలు

యోగా గొప్పతనం చెప్పేందుకే ప్రత్యేకంగా జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహించుకుంటాము. ఇది పదవ యోగా దినోత్సవం.

యోగా ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. దాని ప్రయోజనాలను గుర్తించడానికి ఐక్యరాజ్యసమితి 2014లో తొలిసారి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. యోగా భౌతిక, మానసిక, ఆధ్యాత్మిక శ్రేయస్సుకు ఎంతో మేలు చేస్తుందని, దీనిపై అవగాహన పెంచేందుకే ఈ యోగా దినోత్సవాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పింది. ప్రాచీన భారతదేశంలో ఉద్భవించిన యోగా ప్రపంచ దేశాలకు పాకింది. గత పదేళ్లుగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. ప్రధానమంత్రి మోడీ 2015లో యోగాను ప్రచారం చేయడంలో కీలక వ్యక్తిగా మారారు. ఈసారి శ్రీనగర్ నుండి నరేంద్ర మోడీ యోగా దినోత్సవ వేడుకలకు నాయకత్వం వహిస్తున్నారు.


**ఈ ఏడాది థీమ్:** మన కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ 'యోగా ఫర్ సేల్ఫ్ అండ్ సొసైటీ'తో పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను మొదలుపెట్టబోతోంది. యోగా అనేది కేవలం ఒక వ్యక్తి కోసమే కాదు తనతో పాటు జీవిస్తున్న సమాజం కోసం అని కూడా చెప్పడమే ఈ సంవత్సరం థీమ్.

ఆధునిక తరానికి యోగా గొప్పతనాన్ని వివరించాలని ఆయుష్ ప్రయత్నిస్తోంది. యోగా అనేది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇది ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఆధునిక జీవితంలో ఒత్తిడి వల్ల ఎంతో మంది కష్టపడుతున్నారు. గాడ్జెట్లను ఎక్కువగా ఉపయోగించడం, అధిక సమయం పాటూ కూర్చుని పని చేయడం వంటి వాటి వల్ల శారీరక, మానసిక సమస్యలు వస్తున్నాయి. వాటికి చెక్ పెట్టే శక్తి యోగాకు ఉంది. యోగా అనేది శారీరక వ్యాయామం మాత్రమే కాదు. ఇది మానసిక, ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉంటుంది. ప్రశాంతతను అందిస్తుంది.

**యోగాకు తినాల్సిన ఆహారం :** ఆయుష్ యోగా చేసేవారికోసం కొత్త ఆహార మార్గదర్శకాలను విడుదల చేసింది. ఆ మార్గదర్శకాల ప్రకారం శరీరానికి, మనసుకు అనువైన ఆహారాన్ని తినాలని చెబుతోంది. శాకాహారం తినడమే యోగా సాధనకు మంచిదని వివరిస్తోంది. ముప్పై ఏళ్ల వయసు దాటిన వ్యక్తి లేదా అనారోగ్యం, అధిక శారీరక శ్రమ వంటివి పడుతున్న వ్యక్తులు తప్ప మిగతా వారంతా రోజుకు రెండు పూటలా తింటే సరిపోతుందని, అది కూడా శాకాహారం తింటే మంచిదని చెబుతోంది ఆయుష్.

**యోగా వల్ల ఈ రోగాలన్నీ పరార్ :** ప్రతిరోజూ యోగా చేస్తే శారీరక, మానసిక ప్రయోజనాలు ఎన్నో కలుగుతాయి. వైద్య పరిశోధనలు కూడా యోగా అనేక రోగాలను దూరం పెడుతుందని చెబుతోంది. ప్రతిరోజూ యోగా పావుగంట నుంచి అరగంట చేస్తే చాలు శారీరక దృఢత్వంతో పాటు కార్డియోవాస్కులర్ అనారోగ్యాలు వచ్చే అవకాశం చాలా వరకు తగ్గుతుంది. మధుమేహం, అధిక రక్తపోటు, శ్వాసకోశ వ్యాధులు వంటివి నిర్వహించడంలో యోగా ఎంతో సాయపడుతుంది. జీవనశైలి సంబంధిత రుగ్మతలను తట్టుకోవడంలో యోగా ముందుంటుంది. ఎవరైతే డిప్రెషన్, మానసిక ఒత్తిడి, అలసట వంటి వాటితో బాధపడుతున్నారో వారు ప్రతిరోజు యోగా చేయడం చాలా అవసరం. ఇక మహిళలు ప్రతిరోజు యోగా చేయడం వల్ల నెలసరి సమస్యలు తగ్గుతాయి. యోగా అనేది ఆరోగ్యమైన శరీరాన్ని అందించడమే కాదు, మనసును స్థిరంగా ఉంచే ప్రక్రియ. ఇది సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి ఒక దారి చూపిస్తుంది.

యోగా చేసే ముందు ఒక ప్రశాంతమైన వాతావరణాన్ని ఎంచుకోండి. యోగాభ్యాసం ఖాళీ పొట్టతో చేయాలి. లేదా తేలికపాటి ఆహారాన్ని తిన్నాక చేయాలి. మరీ బలహీనంగా అనిపిస్తే గోరువెచ్చని నీటిలో కాస్త తేనె వేసుకొని తాగి యోగా చేయవచ్చు. యోగాభ్యాసాన్ని చేసే ముందు మూత్రాశయం, ప్రేగులు ఖాళీగా ఉండాలి. అంటే ముందుగానే యూరిన్, లెట్రిన్ వంటి పనులు ముగించుకుంటే మంచిది. యోగా చేసేటప్పుడు తేలికైన సౌకర్యంతమైన కాటన్ ఇస్తులను ధరించి చేయడం మంచిది. ఎవరైతే తీవ్ర అలసటతో, అనారోగ్యాలతో బాధపడుతున్నారో అలాంటివారు యోగా చేయకూడదు. అలాగే దీర్ఘకాలిక వ్యాధులు గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారు కూడా యోగాభ్యాసాలను చేసేముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. గర్భం ధరించిన వారు, నెలసరిలో ఉన్నవారు కూడా యోగా చేసేముందు యోగా నిపుణులకు సంప్రదించి చేయడం ఉత్తమం.






# ఉప్పల్‌లో ఒక్కటే టీ20..

సొంతగడ్డపై టీమిండియా 2024-25 షెడ్యూల్..!

పొట్టి ప్రపంచకప్ ట్రోఫీలో అదరగొడుతున్న టీమిండియా త్వరలోనే సొంతగడ్డపై వరుసపెట్టి మ్యాచ్‌లు ఆడనుంది. భారత జట్టు స్వదేశంలో 202425 సీజన్‌లో భాగంగా ఆడనున్న అంతర్జాతీయ మ్యాచ్‌ల షెడ్యూల్ వచ్చేసింది. టీమిండియా ఏ జట్టుతో ఎన్ని మ్యాచ్‌లు ఆడుతుంది? అనే వివరాలను గురువారం భారత క్రికెట్ బోర్డు వెల్లడించింది. సెప్టెంబర్ 19 వ తేదీతో సీజన్ ఆరంభం కానుందని బీసీసీఐ ప్రకటనలో తెలిపింది. సీజన్ తొలి ఫైట్‌లో భాగంగా బంగ్లాదేశ్‌తో రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా టెస్టు సిరీస్ ఆడనుంది. అనంతరం ఇరుజట్ల మధ్య మూడు టీ20ల సిరీస్ జరుగనుంది. అక్టోబర్ 12న జరిగే భారత్, బంగ్లా ఆఖరి పొట్టి పోరుకు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదిక కానుంది. ఆ తర్వాత న్యూజిలాండ్ జట్టు భారత పర్యటనకు రానుంది. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15 వరకూ జరిగే మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో కివీస్ తలపడనుంది.

ఇవి ముగియగానే.. ఇంగ్లండ్ జట్టు టీ20, వన్డే సిరీస్ కోసం భారత్‌లో అడుగుపెట్టనుంది. 2025 జనవరి 22 నుంచి ఫిబ్రవరి 12 వరకూ జరిగే ఈ రెండు ఫార్మాట్ల సిరీస్‌లో టీమిండియాకు ఇంగ్లీష్ జట్టు సవాల్ విసరనుంది.

**బంగ్లాదేశ్ సిరీస్:** తొలి టెస్టు చెన్నై వేదికగా సెప్టెంబర్ 19 నుంచి 24.
రెండో టెస్టు సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1.
టీ20 సిరీస్‌లో మొదటి మ్యాచ్ ధర్మశాలలో అక్టోబర్ 6.
రెండో మ్యాచ్ అక్టోబర్ 9న ఢిల్లీలో.
మూడో టీ20 అక్టోబర్ 12న హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో.
న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్.. బెంగళూరు వేదికగా తొలి టెస్టు అక్టోబర్ 16 నుంచి అక్టోబర్ 20 వరకూ.
పుణే వేదికగా అక్టోబర్ 24 నుంచి 28వ తేదీ వరకూ.
మూడో టెస్టు నవంబర్ 1 నుంచి 5వ తేదీ వరకూ ముంబైలో.
ఇంగ్లండ్‌తో వన్డే, టీ20 సిరీస్.. 2025 జనవరి 22న చెన్నైలో తొలి టీ20.
కోల్‌కతా వేదికగా జనవరి 25న రెండో టీ20.
జనవరి 28న రాజ్‌కోట్‌లో మూడో టీ20. జనవరి 31న పుణేలో, ఫిబ్రవరి 2న ముంబై వేదికగా నాలుగో, ఐదో టీ20 మ్యాచ్‌లు జరుగనున్నాయి.
అనంతరం ఫిబ్రవరి 6న నాగ్‌పూర్ మ్యాచ్‌తో వన్డే సిరీస్ షురూ కానుంది. కటక్ వేదికగా ఫిబ్రవరి 9న రెండో వన్డే, అక్టోబర్ 12న అహ్మదాబాద్ వేదికగా మూడో వన్డే జరుగనున్నాయి.

# పుట్టుక నీది.. చావు నీది... బ్రతుకంత తెలంగాణది

## నేడు తెలంగాణా జాతి పిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి



తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 1934, ఆగస్టు 6న వరంగల్ జిల్లా, ఆత్మకూరు మండలం అక్కంపేటలో జయశంకర్ విశ్వబ్రాహ్మణ కులం లో జన్మించారు. తల్లి మహాలక్ష్మి, తండ్రి లక్ష్మీకాంత్‌రావు. ఆయనకు ముగ్గురు అన్నదమ్ములు, ముగ్గురు అక్కచెల్లెళ్లు ఉన్నారు. జయశంకర్ తల్లిదండ్రులకు రెండో సంతానం. సొంత కుటుంబాన్ని నిర్మించుకోకుండా తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా మిగిలిపోయాడు.. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారు. ఆర్థికశాస్త్రంలో పీహెచ్‌డి పట్టా పొంది, ప్రిన్సిపాల్‌గా, రిజిస్ట్రార్‌గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్ ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారు.అధ్యాపకుడిగా ఆయన ఎంతో మందికి మార్గనిర్దేశం చేశారు. వృత్తిపట్ల నిబద్ధతను, తెలంగాణ ఉద్యమం పట్ల చిత్తశుద్ధిని వారిలో నూరిపోశారు. ఎమ్జన్సీ కాలంలో ఆయన సీకేఎం కళాశాలకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. సీకేఎం కళాశాల అంటేనే జిల్లాలో విప్లవ విద్యార్థి ఉద్యమానికి కేంద్రంగా అప్పట్లో పేరుండేంది. విప్లవకవి వరవరరావు లాంటి వాళ్లు ఆ కాలేజీలో అధ్యాపకులుగా వ్యవహరించారు. ఎమ్జన్సీ గడ్డురోజుల్లో ఆయన కళాశాలను నడిపి ఎంతో మంది విద్యార్థుల్ని, అధ్యాపకుల్ని ఆయన నిర్బంధం నుంచి కాపాడారు. ఆయన అధ్యాపకుడిగా హన్మకొండలోని మల్టీపర్పస్ స్కూల్లో మొదట తెలుగు బోధించారు. ఒక అధ్యాపకున్ని విద్యార్థులు గుర్తుపెట్టుకోవడం సర్వసాధారణమే కానీ ఒక అధ్యాపకుడే తన విద్యార్థుల్ని గుర్తుపెట్టుకొని పేరుపెట్టి పిలవడం ఒక్క జయశంకర్‌కే సాధ్యం అంటూ ఆయనకు తనకు 35 ఏళ్ల అనుబంధం ఉందని, ప్రముఖ సాహితివేత్త రామశాస్త్రి కన్నీళ్లపర్యంతమయ్యారు. జయశంకర్ విద్యార్థుల్లో అనేక మంది దేశవిదేశాల్లో ప్రస్తుతం ప్రముఖ స్థానంలో ఉన్నారు. వీరిలో కేయూ మాజీ ప్రొఫెసర్ ఎన్. లింగమూర్తి, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రొఫెసర్ కే. సీతారామావు తదితరులు అనేక మందికి ఆదర్శ గురువు జయశంకర్.

తెలంగాణా ఉద్యమంలో 1969 తెలంగాణా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. 1952 లో జయశంకర్ నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్, ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నాడు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థి నాయకుడిగా ఆయన 1954 లో ఫజల్ అలీ కమిషన్‌కు నివేదిక ఇచ్చాడు. కె.సి.ఆర్‌కు సలహాదారుగా, మార్గదర్శిగా తోడ్పాటు అందించాడు. తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై ఆయన పుస్తకాలు రాశాడు. తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో, విదేశాల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకత గురించి ప్రసంగాలు చేశాడు. జయశంకర్ తన ఆస్తిని, జీవితాన్ని తెలంగాణ కోసం అంకితం చేశాడు. అబ్ తొ ఏక్ హీ ఖ్వాయిష్ హై, వొ తెలంగాణ దేఖ్‌నా ఔర్ మర్‌జానా' (ఇప్పుడైతే నాకు ఒకే కోరిక మిగిలింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలి, తర్వాత మరణించాలి) అని అనేవాడు.విదేశాల్లో తెలంగాణ ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీదాకా, ఢిల్లీ నుంచి అమెరికా దాకా వ్యాప్తి చేయడంలో ఆయన పాత్ర మరవలేనిది. విద్యార్థి దశ నుంచే తెలం'గానం'ఆచార్య జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణకు జరుగుతోన్న అన్యాయాల పట్ల, అసమానతల పట్ల తీవ్రంగా పోరాటం చేశారు. 1952 నాన్ ముల్కీ ఉద్యమంలోకి ఉరికి ఆనాటి నుంచి సమరశీల పాత్రను పోషించారు. ఎవరూ మాట్లాడటానికి సాహసించని కాలంలోనే 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను ఎండగట్టిన ధీశాలి జయశంకర్. విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ మొదటి ఎస్సార్సీ కమిషన్ ముందు హాజరై తెలంగాణ వాణిని బలంగా వినిపించిన మేధావి కొత్తపల్లి జయశంకర్. అధ్యాపకునిగా, పరిశోధకుడిగా ఆయన ఏం చేసినా తెలంగాణ కోణంలోనే నిత్యం ఆలోచించి ఆచరించే మహనీయుడు. తెలంగాణ డిమాండ్‌ను 1969 నుంచి సునిశితంగా అధ్యయనం చేస్తూ, విశ్లేషిస్తూ ప్రతీరోజూ రచనలు చేసాడు. తెలంగాణలోని ప్రతీపల్లె ఆయన మాటతో పోరాట గుత్ప అందుకున్నది. ఆయన తిరగని ప్రాంతం లేదు. తెలంగాణ విషయంలో ఆయన చెప్పని సత్యం లేదు. జాతీయ, అంతర్జాతీయ వేదికలమీద, విశ్వవిద్యాలయాల పరిశోధనా సంస్థల సభలో, సమావేశాల్లో తెలంగాణ రణన్నినాదాన్ని వినింపించిన పోరాట శీలి.ఉస్మానియాను తలుచుకుంటే తెలంగాణ వాడినైనందుకు గర్వంతో ఛాతి ఉబ్బుతుంది. ఎన్నెన్ని పోరాటాలకు, ఆరాటాలకు అది వేదికైంది చెప్పు.. అందరికీ ఉస్మానియా యూనివర్శిటీ అంటే చెట్లు కనిపిస్తయి.. కానీ మొన్నటికి మొన్న తెలంగాణ కోసం అమరులైన అనేక మంది విద్యార్థులు ఆ చెట్ల సాక్షిగా నాకు కళ్లముందే కదుల్తు కనిపిస్తరు. దు:ఖమొస్తది.. అయితే నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచే అదృష్టం ఎంతమందికి దక్కుతుంది. వాళ్లకు మరణం లేదు... అదే ఉస్మానియాలో డిసెంబర్ 9 ప్రకటన తర్వాత పిల్లలు జరుపుకున్న సంబరం నా జీవితంలో మర్చిపోలేని గొప్ప జ్ఞాపకం. కానీ వారి భవిష్యత్ కలలతో ఆడుకున్నది ఎవరు? వారి ఆశలతో ఆడుకుని... వారి శవాలపై ప్రమాణం చేసిన రాజకీయనాయకులకు వాళ్ల ఉసురు తగలకుండా పోతుందా'తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కాంక్ష గురించిమా వనరులు మాకున్నాయి. మా వనరులపై మాకు అధికారం కావాలి. యాచక దశ నుంచి శాసక దశకు తెలంగాణ రావాలి! మా తెలంగాణ మాగ్గావాలి..!!తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారు.






## డ్రాగన్‌లో నెగెటివ్ రోల్‌లో తారక్..!

హీరోలను నెగెటివ్ షేడ్స్‌లో చూపించడంలో ప్రశాంత్‌నీల్‌ది ప్రత్యేకశైలి. 'కేజీఎఫ్' ఫ్రాంచైజీనే అందుకు ఉదాహరణ. 'సలార్ శౌర్యాంగపర్వం' తర్వాత ఆయన ఎన్టీఆర్‌తో సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు 'డ్రాగన్' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. డ్రాగన్ అంటే యూరోపియన్ సంస్కృతిలో చెడుకి గుర్తు. మైథాలజీలో 'డ్రాగన్' అంటే రాక్షసుడు. చూపులకు పాములా, కాళజెర్రిలా కనిపించే డ్రాగన్‌కి నిప్పును పీల్చే గణం ఉంటుంది. అలాగే డ్రాగన్ అంటే అలజడికి సింబాలిక్. మరి ఇలాంటి భయంకరమైన టైటిల్‌ని ఈ సినిమాకు అనుకోవడం ప్రస్తుతం చర్చకు దారితీసింది. ఇదిలావుంటే.. తాజా సమాచారం ప్రకారం ఇందులో తారక్‌ది నెగెటివ్ రోల్ అని తెలుస్తున్నది. టైటిల్‌కి తగ్గట్టుగా ఉండేలా తారక్ కేరక్టర్‌ని ప్రశాంత్ డిజైన్ చేశారట. హీరోను నెగెటివ్‌గా చూపించడంలో ప్రశాంత్ మాస్టర్ అయితే.. నెగెటివ్ పాత్రల్లో నటించడంలో తారక్ ప్రిన్సిపల్. 'టెంపర్'లో పోలీస్‌ఆఫీసర్ దయాగా ఆయన నటన గురించి ఇప్పటికీ చెప్పుకుంటారు. ఇక 'జై లవకుశ'లో 'జై' పాత్ర గురించి అందరికీ తెలిసిందే. ఓ విధంగా నటుడిగా తారక్ విశ్వరూపం అది. ప్రస్తుతం హృతిక్‌రోషన్‌తో చేస్తున్న 'వార్' సినిమాలో కూడా తారక్ నెగెటివ్ రోల్‌లోనే కనిపిస్తారని బాలీవుడ్ టాక్. ప్రశాంత్‌నీల్ కూడా ఆయన్ని నెగెటివ్‌గా చూపించబోతున్నాడని తెలుస్తున్నది. ఇది అభిమానులను నిజంగా ఆనందింపజేసే వార్తే.



## ఆర్కిటెక్ట్ నిత్య పాత్రలో ఏజెంట్ భామ

ఏజెంట్, గాండీవధారి అర్జున చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది సాక్షి వైద్య. ఆ సినిమాలు ఆశించిన ఫలితాలను సాధించలేకపోయినా ఈ భామ అభినయానికి మాత్రం మంచి మార్కులు పడ్డాయి. తాజాగా ఈ సొగసరి తెలుగులో మరో మంచి ఆఫర్‌ను సొంతం చేసుకుంది. వివరాల్లోకి వెళితే...ఇటీవలే 'మనమే' సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చారు హీరో శర్వానంద్. ప్రస్తుతం ఆయన తన 37వ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. 'సామజవరగమన' ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నారు. రామబ్రహ్మం సుంకర నిర్మాత. తాజాగా ఈ చిత్రంలో కథానాయికగా సాక్షి వైద్యను ఖరారు చేశారు. బుధవారం ఆమె పుట్టిన రోజును పురస్కరించుకొని కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో ఆమె ఆర్కిటెక్ట్ నిత్య పాత్రలో కనిపిస్తుందని, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని, ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుతున్నామని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కథ: భాను భోగవరపు, సహనిర్మాత: అజయ్ సుంకర, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: రామ్ అబ్బరాజు.





## శ్రద్ధా కపూర్ ప్రేమాయణం

దేశవ్యాప్తంగా మంచి పాపులారిటీ ఉన్న కథానాయికల్లో శ్రద్ధా కపూర్ ఒకరు. ఆషికీ2, ఓకే జాను, చిచోరే, సాహో వంటి చిత్రాలతో ఆమె యువతరానికి బాగా చేరువైంది. ఆమె గత చిత్రం 'తూ జూతీ మై మక్కర్' కమర్షియల్‌గా మంచి విజయాన్ని సాధించింది. ప్రస్తుతం ఆమె 'స్త్రీ2' చిత్రంలో నటిస్తున్నది. ఈ నేపథ్యంలో ఈ భామ సరికొత్త ప్రేమాయణం బాలీవుడ్‌లో హాట్‌టాపిక్‌గా మారింది. 'తూ జూతీ మై మక్కర్' చిత్ర రచయితల్లో ఒకరైన రాహుల్ మోదీతో ఈ అమ్మడు ప్రేమలో పడిందని ప్రచారం జరుగుతున్నది. తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రాహుల్ మోదీతో కలిసి ఉన్న ఓ ఫొటోను షేర్ చేసింది. ఇందులో రాహుల్ చేతిని పట్టుకొని నవ్వుతూ కనిపిస్తున్నది శ్రద్ధాకపూర్. ఈ ఫొటోకు స్మైలీ, లవ్ ఎమోజీలను జోడించింది. ఈ ఫొటో ద్వారా తన లవ్‌ఎఫైర్‌ను శ్రద్ధాకపూర్ అధికారికంగా ప్రకటించిందని అభిమానులు భావిస్తున్నారు. 'తూ జూతి మై మక్కర్' సినిమా సమయంలోనే వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం ఏర్పడిందని, అప్పటి నుంచి డేటింగ్‌లో ఉన్నారని వారి సన్నిహితులు అంటున్నారు.

## యథార్థ ఘటనల 'మట్కా'..

వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మట్కా'. కరుణ కుమార్ దర్శకుడు. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్‌ను జరుపుకుంటున్నది. నలభై రోజుల పాటు జరిగే ఈ తాజా షెడ్యూల్ కోసం రామోజీ ఫిల్మ్ సిటీలో భారీ సెట్‌ను నిర్మించారు. ఇందులో ప్రధాన తారాగణం పాల్గొనగా కీలక ఘట్టాలను చిత్రీకరించనున్నారు. 'దేశం మొత్తం సంచలనం సృష్టించిన యథార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమా తెరకెక్కుతున్నది. డిఫరెంట్ టైమ్ లైన్స్‌లో నడిచే ఈ కథలో హీరో వరుణ్‌తేజ్ నాలుగు విభిన్న అవతారాల్లో కనిపిస్తారు. యూనివర్సల్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ సినిమా అన్ని భాషల వారికి కనెక్ట్ అవుతుంది' అని చిత్రబృందం పేర్కొంది. నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి, నవీన్‌చంద్ర, అజయ్‌ఘోష్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఏ.కిషోర్ కుమార్, సంగీతం: జీవీ ప్రకాష్ కుమార్, నిర్మాతలు: విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: కరుణ కుమార్.





## మూడు ప్రపంచాల కథ కల్కి

'కల్కి 2898' సినిమా కథ గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు దర్శకుడు నాగ్‌అశ్విన్. మూడు విభిన్న ప్రపంచాల మధ్య నడిచే ఈ కథ ప్రేక్షకులకు ఆద్యంతం కొత్త అనుభూతిని అందిస్తుందని తెలిపారు. ప్రభాస్ కథానాయకుడిగా ఆయన దర్శకత్వంలో రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రం ఈ నెల 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో 'వరల్డ్ ఆఫ్ కల్కి 2898 ఏడీ2' పేరుతో దర్శకుడు నాగ్‌అశ్విన్ ఓ వీడియోను పంచుకున్నారు. ఇందులో 'కల్కి' కథా సారాంశాన్ని వివరించారు. కాశీ, కాంప్లెక్స్, శంబాలా అనే మూడు ప్రపంచాల నడుమ ఈ కథ నడుస్తుందని తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'గంగానది ఒడ్డున ఉన్న కాశీని ప్రపంచంలోనే మొదటి నగరమని అనేక శాసనాల్లో పేర్కొన్నారు. మన నాగరికత పుట్టుక కూడా ఇక్కడ నుంచే ఆరంభమైందని చెబుతారు. ఒకవేళ కాశీనే మానవాళికి చివరి నగరమైతే ఎలా ఉంటుందనే ఊహ నుంచి ఈ కథ రాసుకున్నా. కాశీపైన తిరగేసిన పిరమిడ్ ఆకారంలో ఓ నిర్మాణం ఉంటుంది. దానిని కాంప్లెక్స్ అంటారు. అదొక స్వర్గంలాంటిది. కాంప్లెక్స్‌లో ఉండే వనరులను కాశీ ప్రజలకు అందకుండా కొందరు నియంత్రిస్తుంటారు. ఈ రెండు ప్రపంచాలతో పాటు శంబాలా అనే మరో ప్రపంచం ఉంటుంది. ఇది కల్కి కథకు అనుసంధానమై ఉంటుంది. ఇక్కడ నుంచే విష్ణువు చివరి అవతారం కల్కి వస్తుంది. ఈ మూడు ప్రపంచాల మధ్య సంబంధం ఏమిటన్నదే 'కల్కి'లో ఆసక్తికరమైన అంశం' అని నాగ్‌అశ్విన్ తెలిపారు. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్, దీపికా పడుకోన్, దిశా పటానీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మిస్తున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com